TGTEL/26/A2394




# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 02 | సంచిక: 280 | హైదరాబాద్ | బుధవారం | 18-03-2026 | పేజీలు: 08

# ఉద్యోగ కల్పన ఏమైంది?




కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది 11 వేల ఉద్యోగాలే
67 వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం
మొదటి ఏడాదిలోనే 2 లక్షల కొలువులు ఎందుకివ్వలేదు
రాష్ట్రంలో సంపూర్ణ రుణమాఫీ చేయలేదు
చేసినట్టు నిరూపిస్తే నేను రాజీనామాకు సిద్ధం
కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగింది
రేవంత్ రెడ్డి హార్వర్డ్ వెళ్లి చదువుకున్నాడు సరే..
పేద విద్యార్థుల రీయింబర్స్ మెంట్ ఎందుకు ఇస్తలేరు
అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనపై అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం 67 వేల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటోందని, కానీ నిజంగా ఇచ్చినవి కేవలం 11 వేల ఉద్యోగాలేనని ఆయన ఆరోపించారు. శాసన సభ వేదికగా మాట్లాడిన కేటీఆర్, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అనేక ప్రశ్నలు లేవనెత్తారు. అధికారంలోకి ..మిగతా 2లో

# కాంగ్రెస్ పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి



సంక్షేమ పథకాలపై లెక్కలతో సహా వివరిస్తాం
53 లక్షల మందికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
1.06 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం
దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు సన్నబియ్యం
బీఆర్ఎస్ డబుల్ బెడ్రూం అంటూ మోసం..
మేం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం
రైతు భరోసా కింద ఎకరాకు రూ. 6వేలు అందజేస్తున్నాం
రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలనలో అప్పులు పాలు చేశారు
అయినా మేం సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాం
ఇంత చేస్తున్నా ఆరోపణలు చేయడం సరికాదు
అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలు అసత్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతోందో గణాంకాలతో సహా ..మిగతా 2లో

# హ్యామ్ రోడ్ల పేరిట భారీ కుంభకోణం..

హ్యామ్ రోడ్ల పేరిట
భారీ కుంభకోణం జరుగుతోంది
హ్యామ్ రోడ్ల పేరుతో రూ.18 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు
మాజీ మంత్రి హరీష్ రావు
మరోసారి సంచలన ఆరోపణలు

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. అసెంబ్లీలో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్రంలో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. హ్యామ్ (HAM) రోడ్ల పేరిట సుమారు రూ.18 వేల కోట్ల స్కాం జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆనాడు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తే రేవంత్ రెడ్డి వద్దు అని గొడవ పెట్టారని.. ఇప్పుడు 10 శాతం మొబిలైజేషన్ ఇస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ... ..మిగతా 2లో



# డ్రగ్ టెస్టుకు సీఎం సిద్ధం.. మరి కేటీఆర్ సిద్ధమా?

మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యపై తీవ్ర ఆందోళన
ప్రజాప్రతినిధులందరూ
డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలి
డ్రగ్ టెస్టుకు సీఎం సిద్ధం, మరి కేటీఆర్




**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

శాసన మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యపై తీవ్ర ఆందోళన ..మిగతా 3లో

# నేను పార్టీ వీడతానని సంజయ్‌కు చెప్పానా?..

## మా పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టాడు!

తనతో కలిసి పనిచేయాలని
జగిత్యాల ఎమ్మెల్యే ఆఫర్ ఇచ్చారు
సంజయ్ బీఆర్ఎస్‌లో
ఉన్నారని స్పీకర్ అంటున్నారు
నాకు ఆఫర్
ఇవ్వడానికి సంజయ్ ఎవరు?
నేను పార్టీ
వీడతానని ఆయనకు చెప్పానా?



03

# మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై సిట్

దుబాయ్ లింకులపై ఫోకస్
ఫామ్ హౌస్
ఘటనపై కీలక మలుపు
చేవెళ్ల డీసీపీ నేతృత్వంలో
విచారణ ప్రారంభం
డ్రగ్స్ సరఫరా
మార్గాలపై లోతైన దర్యాప్తు
కాల్పుల ఘటనతో
బయటపడ్డ అసలు నిజాలు
పలువురికి డ్రగ్స్ టెస్టుల్లో పాజిటివ్
రాజకీయ వర్గాల్లో
కలకలం రేపిన సంఘటన



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లాలో సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్‌కు చెందిన నాయకుడు పైలట్ రోహిత్ రెడ్డికు సంబంధించిన ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు ..మిగతా 2లో

# జగ్గారెడ్డిని పీసీసీ చీఫ్ చేయాలి

మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు
జగ్గారెడ్డి పీసీసీ చీఫ్ అయితే 100 సీట్లు
పీజేఆర్ లాంటి మాస్ లీడర్ జగ్గారెడ్డి
టీపీసీసీ పదవిపై మళ్లీ ఊహాగానాలు
జగిత్యాలలో జీవన్ రెడ్డి అసంతృప్తి తీవ్రం
పార్టీ మార్పుపై
సంకేతాలు ఇస్తున్న సీనియర్ నేత
స్థానిక నాయకత్వంపై తీవ్ర విమర్శలు



02

## హ్యామ్ రోడ్ల పేరిట భారీ కుంభకోణం..



**మొదటిపేజీ తరువాయి**

‘రాష్ట్రంలో అతిపెద్ద కుంభకోణం జరుగుతోంది. హ్యామ్ రోడ్ల పేరుతో రూ.18 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ (ఆర్ అండ్ బీ)లో రూ.12 వేల కోట్లు, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో రూ.6 వేల కోట్లు కలిపి భారీ స్థాయిలో అవకతవకలు జరుగుతున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తే అప్పటి ప్రతిపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి వద్దు అని గొడవ పెట్టారు. ఇప్పుడు అదే ప్రభుత్వం 10 శాతం మొబిలైజేషన్ ఇస్తోంది. ఇందులో కమిషన్లు తీసుకుని ఎన్నికల ఖర్చు కోసం పంపబోతున్నారు. ఈ వ్యవహారం పెద్ద స్థాయి స్కాం గా మారే ప్రమాదం ఉంది’ అని ఆరోపించారు.

ఈ టెండర్లకు సీఓటీ (COT) అనుమతి కూడా అవసరం లేకుండా, డిపార్ట్‌మెంట్ స్థాయిలోనే అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 34 టెండర్ ప్యాకేజీలలో ఇప్పటికే 24 టెండర్లు ఓపెన్ చేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ల మధ్య కుమ్మక్కుతో 20 నుంచి 30 శాతం వరకు అధిక ధరలకు టెండర్లు వేయించారని కూడా ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రజల డబ్బును కాపాడాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

---

## జగ్గారెడ్డిని పీసీసీ చీఫ్ చేయాలి

- **మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు**
- **జగ్గారెడ్డి పీసీసీ చీఫ్ అయితే 100 సీట్లు**
- **పీజేఆర్ లాంటి మాస్ లీడర్ జగారెడ్డి**
- **టీపీసీసీ పదవిపై మళ్లీ ఊహాగానాలు**
- **జగిత్యాలలో జీవన్ రెడ్డి అసంతృప్తి తీవ్రం**
- **పార్టీ మార్పుపై సంకేతాలు ఇస్తున్న సీనియర్ నేత**
- **స్థానిక నాయకత్వంపై తీవ్ర విమర్శలు**






**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మరోసారి అంతర్గత చర్చలు, వివాదాలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీశాయి. ఆయన చేసిన కామెంట్లు పార్టీ లోపలి పరిస్థితులపై స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ అంటే స్వేచ్ఛా భావాలకు ప్రతీక అని చెప్పుకునే పరిస్థితి ఈ వ్యాఖ్యలతో మరోసారి బయటపడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లాడిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంగారెడ్డి నాయకుడు జగ్గారెడ్డి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగ్గారెడ్డి ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే మాస్ లీడర్ అని కొనియాడారు. అలాంటి నాయకుడిని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా నియమిస్తే పార్టీకి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఆయన మాటల్లో స్పష్టతతో పాటు ఒక రకమైన సూచన కూడా కనిపించిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. జగ్గారెడ్డి పీసీసీ చీఫ్ అయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని కోమటిరెడ్డి ధైర్యంగా చెప్పడం మరింత చర్చకు దారి తీసింది. ఈ వ్యాఖ్యలు ఎందుకు చేశారు? ప్రస్తుతం ఉన్న నాయకత్వంపై అసంతృప్తి ఉందా? లేక భవిష్యత్తు వ్యూహాల్లో భాగమా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

జగ్గారెడ్డి రాజకీయ ప్రయాణం కూడా ఆసక్తికరంగానే ఉంది. అసలు పేరు తూర్పు జయప్రకాశ్ రెడ్డి అయిన ఆయన, రాజకీయాల్లో మొదట బీజేపీ నుంచి ప్రవేశించారు. తరువాత వివిధ పార్టీల్లో పనిచేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంచి పేరు సంపాదించారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ఆయనకు మాస్ ఫాలోయింగ్ ఉందనే విషయం తెలిసిందే.2018లో సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన జగ్గారెడ్డి, 2023 ఎన్నికల్లో మాత్రం ఓటమి చవిచూశారు. బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ ఆయన ప్రభావం తగ్గలేదనే అభిప్రాయం ఉంది. ఆయన భార్య నిర్మల జగ్గారెడ్డికి టీజీఐఐసీ చైర్‌పర్సన్ పదవి ఇవ్వడం కూడా అదే సూచిస్తుంది. ఇది కాంగ్రెస్ నాయకత్వం ఆయనపై నమ్మకం ఉంచిందనే సంకేతంగా భావిస్తున్నారు.

జగ్గారెడ్డి వ్యక్తిత్వం గురించి కూడా కోమటిరెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఎవరైనా కష్టాల్లో ఉంటే వెంటనే స్పందించే నాయకుడు అని, ప్రజలకు దగ్గరగా ఉండే స్వభావం ఆయనకు ఉందని చెప్పారు. ఈ లక్షణాలే ఆయనను మాస్ లీడర్‌గా నిలబెట్టాయని అభిప్రాయపడ్డారు. మరో పీజేఆర్ స్థాయికి ఎదిగే నాయకుడు అని చెప్పడం గమనార్హం. ఇదిలా ఉండగా, మరోవైపు జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. అక్కడ సీనియర్ నేత జీవన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీ మార్పుపై ఆలోచనలు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీలో కలకలం రేపుతున్నాయి.

జీవన్ రెడ్డి తన అసంతృప్తికి కారణం ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ అని స్పష్టం చేశారు. తనకు ఎంత ఇబ్బంది కలిగితేనే పార్టీ మారాలని ఆలోచిస్తానో అర్థం చేసుకోవాలని పార్టీ నాయకత్వాన్ని కోరారు. కాంగ్రెస్‌తో తనకు 40 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అయితే ఇంకా తాను పార్టీని వీడలేదని కూడా స్పష్టం చేశారు.జగిత్యాలలో అభివృద్ధి పనులు సరిగా జరగడం లేదని జీవన్ రెడ్డి ఆరోపించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే సరిగ్గా వినియోగించుకోవడం లేదని విమర్శించారు. ప్రజల అభివృద్ధి హక్కును సాధించడంలో విఫలమవుతున్నారని అన్నారు. ఒక నాయకుడు తప్పు మార్గంలో నడిస్తే ప్రజలు అంగీకరించరని హెచ్చరించారు.

ఇంకా ఒక ఆసక్తికర అంశం కూడా బయటకు వచ్చింది. జీవన్ రెడ్డి కార్యాలయం నుంచి కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు తొలగించడంపై చర్చ జరుగుతోంది. దీనిపై స్పందించిన ఆయన, ఒకసారి పార్టీని వదిలేస్తే అన్నీ మారిపోతాయని వ్యాఖ్యానించారు. ఇది పార్టీ మార్పుకు సంకేతమా అనే అనుమానాలు మరింత బలపడుతున్నాయి.ఇక స్థానిక రాజకీయాల విషయానికి వస్తే, సంజయ్ బీఆర్ఎస్ నుంచి గెలిచి తరువాత కాంగ్రెస్‌లో చేరడం కూడా వివాదానికి కారణమైంది. ఈ పరిణామాన్ని మొదటి నుంచే జీవన్ రెడ్డి వ్యతిరేకిస్తున్నారు. గతంలో తనకు ఇబ్బందులు కలిగించిన వ్యక్తిని పార్టీలోకి తీసుకోవడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు.

మున్సిపల్ చైర్మన్ పదవి విషయంలో కూడా వివాదం నెలకొంది. తన వర్గానికి ఇవ్వాల్సిన పదవిని ఇవ్వకుండా అడ్డుకున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఈ అంశం కూడా ఆయన అసంతృప్తికి ప్రధాన కారణంగా మారింది. పార్టీలో తనను పట్టించుకోవడం లేదనే భావన ఆయనలో పెరిగిందని తెలుస్తోంది.మొత్తంగా చూస్తే, తెలంగాణ కాంగ్రెస్‌లో రెండు విభిన్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు జగ్గారెడ్డి లాంటి నాయకులను ముందుకు తేవాలని కొందరు భావిస్తుంటే, మరోవైపు సీనియర్ నేతలు అసంతృప్తితో పార్టీ మార్పుపై ఆలోచిస్తున్న పరిస్థితి ఉంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో పార్టీపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయో చూడాలి.

# ఉద్యోగ కల్పన ఏమైంది?

**మొదటిపేజీ తరువాయి**

వచ్చిన తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసిన కేటీఆర్, ఆ హామీ ఏ స్థాయిలో అమలైందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు సంఖ్యలతో మాయాజాలం చేస్తోందని విమర్శించారు.

జాబ్ క్యాలెండర్‌పై కూడా కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి, చివరకు అది కేవలం ఉత్తుత్తి క్యాలెండర్‌గా మిగిలిపోయిందన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం వల్ల నిరుద్యోగుల్లో తీవ్ర నిరాశ నెలకొందని వ్యాఖ్యానించారు. రాజీవ్ యువ వికాసం కార్యక్రమం కూడా ఎలాంటి పురోగతి లేకుండా నిలిచిపోయిందని విమర్శించారు.

ఉద్యోగుల సమస్యలపై మాట్లాడిన కేటీఆర్, ప్రభుత్వం ఇచ్చిన పీఆర్సీ హామీ అమలు కాలేదని అన్నారు. ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామని చెప్పి, ఇప్పటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగులు తమకు రావాల్సిన ప్రయోజనాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, ఇప్పటికే 80 మంది మరణించారని పేర్కొన్నారు.

రైతు సమస్యలపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సంపూర్ణ రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఏ ఒక్క గ్రామంలో అయినా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగిందని నిరూపించగలదా అని ప్రశ్నించారు. అలా జరిగిందని నిరూపిస్తే తాను వెంటనే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. పంట బోనస్ ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రైతులు ఎరువుల కోసం అడిగితే పోలీసులతో దాడులు చేయించారన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలను కూడా కేటీఆర్ తప్పుబట్టారు. Kaleshwaram Lift Irrigation Project ను “కూలేశ్వరం”గా అభివర్ణించడం సరైంది కాదన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల సాగు విస్తీర్ణం పెరిగిందని కేంద్ర ఆర్థిక సర్వే స్పష్టంగా చెప్పిందని గుర్తు చేశారు. అయినప్పటికీ రాజకీయ కారణాలతో ఈ ప్రాజెక్టును అపప్రథకు గురిచేస్తున్నారని విమర్శించారు.

విద్యా రంగంపై కూడా కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతోందని అన్నారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ పరిస్థితులు దారుణంగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలపై కూడా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. సీఎం Harvard University లో చాలా నేర్చుకున్నారని చెప్పుకుంటున్నారని, కానీ ఆ పర్యటన ఖర్చును ప్రభుత్వం భరించిందని అన్నారు. ఆ ఖర్చుతో రాష్ట్రానికి ఏమి లాభం కలిగిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రజా రవాణా అంశంపై మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకానికి తాము వ్యతిరేకం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. అయితే బస్సుల సంఖ్య పెంచకుండా, సరిపడా సీట్లు లేకుండా పథకం అమలు చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఏసీ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని సూచించారు.

హైదరాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని కేటీఆర్ ఆరోపించారు. నగరంలో కొత్తగా ఒక్క ఇటుక కూడా వేయలేదని, ఉన్న నిర్మాణాలను కూల్చివేయడానికే పరిమితమైందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో చేపడుతున్న కార్యక్రమాల వెనుక భూముల వ్యవహారమే ప్రధానంగా ఉందని అన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం భూముల చుట్టూ తిరుగుతోందని ఆరోపించారు.

ముఖ్యంగా ధార్మిక సంస్థల భూముల విషయంలో కూడా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును కేటీఆర్ తప్పుబట్టారు. Sarada Peetham కు కేటాయించిన భూముల విషయంలో కూడా జోక్యం చేసుకుంటోందని ఆరోపించారు. ఈ విధమైన చర్యలు ప్రభుత్వ నిబద్ధతపై అనుమానాలు కలిగిస్తున్నాయని వ్యాఖ్యానించారు.



మొత్తంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగాలు, రైతు సంక్షేమం, విద్య, మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాల్లో స్పష్టమైన పురోగతి కనిపించడంలేదని అన్నారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, కేవలం ప్రకటనలకే పరిమితమైందని ఆరోపించారు.

ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకుని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేటీఆర్ సూచించారు. లేదంటే ప్రజలు తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటారని హెచ్చరించారు.

---

## మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై సిట్



**మొదటిపేజీ తరువాయి**

జరిపేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ నిర్ణయంతో కేసు దర్యాప్తు మరింత వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది.ఈ సిట్‌కు చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నాయకత్వం వహించనున్నారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి అధికారిక ఆదేశాలు జారీ చేశారు. ఈ దర్యాప్తు బృందం ఘటనకు సంబంధించిన అన్ని కోణాలను సమగ్రంగా పరిశీలించనుంది. ముఖ్యంగా ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ, అక్కడికి హాజరైన వ్యక్తులు, డ్రగ్స్ వినియోగం వంటి అంశాలపై లోతైన విచారణ చేపట్టనున్నారు.

ముఖ్యంగా ఈ కేసులో అంతర్జాతీయ సంబంధాలపై కూడా దృష్టి పెట్టడం గమనార్హం. దుబాయ్‌తో సంబంధాలున్నాయా? డ్రగ్స్ సరఫరా ఎక్కడి నుంచి జరుగుతోంది? ఇందులో ఎవరెవరు భాగస్వాములు? అనే అంశాలపై సిట్ ప్రత్యేకంగా దర్యాప్తు చేయనుంది. అలాగే ఈ వ్యవహారంలో ప్రస్తావనకు వచ్చిన నమిత్ శర్మ వ్యాపార లావాదేవీలు, ఆయన సంబంధాలు కూడా విచారణలో కీలకంగా మారనున్నాయి.ఈ ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. రంగారెడ్డి జిల్లా మోయినాబాద్లోని పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌పై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడి సమయంలో అక్కడ జరుగుతున్న పార్టీపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. పోలీసులు తనిఖీలు చేపట్టగా పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది.

దాడి సమయంలో అక్కడ ఉన్న నమిత్ శర్మ కాల్పులకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అక్కడ ఉన్న వారిని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 11 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారణ ప్రారంభించారు.అనంతరం వారిపై డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా పలువురికి పాజిటివ్ వచ్చినట్లు వెల్లడైంది. ఈ విషయం కేసును మరింత సీరియస్‌గా మార్చింది. డ్రగ్స్ వినియోగం జరిగినట్లు స్పష్టమైన సంకేతాలు లభించడంతో దర్యాప్తు మరింత విస్తరించింది. ఇందులో పాల్గొన్న వారందరి పాత్రను పోలీసులు పరిశీలిస్తున్నారు.

ఈ కేసులో రాజకీయ కోణం కూడా బయటపడింది. ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ కూడా ఈ పార్టీలో పాల్గొన్నట్లు సమాచారం. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి కూడా పాజిటివ్ వచ్చినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. దీంతో ఈ ఘటన రాజకీయంగా పెద్ద దుమారం రేపుతోంది.ఈ పరిణామాల నేపథ్యంలో సంబంధిత పార్టీల నుంచి చర్యలు ప్రారంభమయ్యాయి. పైలట్ రోహిత్ రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్ ఇద్దరికీ వారి వారి పార్టీలు నోటీసులు జారీ చేశాయి. ఈ ఘటనపై పూర్తి వివరణ ఇవ్వాలని కోరాయి. విచారణ పూర్తయ్యే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించాయి. ఇది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఇక ఈ కేసులో పాల్గొన్న ఇతరుల వివరాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు, వారి నేపథ్యం, వారి సంబంధాలు వంటి అంశాలపై సిట్ ప్రత్యేక దృష్టి సారించనుంది. ముఖ్యంగా డ్రగ్స్ సరఫరా గొలుసును ఛేదించడమే లక్ష్యంగా విచారణ కొనసాగనుంది.ప్రస్తుతం పోలీసులు సేకరించిన ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా రికార్డులు వంటి అంశాలను విశ్లేషిస్తున్నారు. ఈ కేసులో అంతర్జాతీయ మాఫియా సంబంధాలు ఉన్నాయా అన్న కోణంలో కూడా విచారణ సాగుతోంది. దుబాయ్ లింకులపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఈ కేసుకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. ప్రభుత్వం ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి సిట్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేస్తున్నారు.మొత్తంగా చూస్తే, మొయినాబాద్ ఫామ్ హౌస్ ఘటన కేవలం ఒక పార్టీ వ్యవహారంగా కాకుండా, పెద్ద డ్రగ్స్ నెట్‌వర్క్‌కు సంబంధించినదిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజకీయ, వ్యాపార, అంతర్జాతీయ కోణాలు కలిసిన ఈ కేసు భవిష్యత్తులో మరిన్ని సంచలన విషయాలను బయటపెట్టే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి

**మొదటిపేజీ తరువాయి**

వెల్లడించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై జరిగిన ధన్యవాద తీర్మాన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ప్రజల సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హులైన 53 లక్షల మందికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఈ పథకం ద్వారా మధ్యతరగతి, పేద కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తున్నదని వివరించారు. విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో కుటుంబ ఖర్చుల్లో ఉపశమనం కలిగిందని ఆయన పేర్కొన్నారు.

అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆహార భద్రత కల్పించడంలో ఇది కీలక కార్యక్రమమని పేర్కొంటూ, పేదల ఆకలి సమస్యను తగ్గించడంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోందని చెప్పారు. గతంలో లబ్ధిదారులు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగిస్తూ, పారదర్శకంగా ధాన్య పంపిణీ జరుగుతోందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నాం. రైతు భరోసా ఇస్తున్నామని వివరించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రభావాన్ని కేవలం ఆరోపణలతో తగ్గించలేమని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పథకం వెనుక స్పష్టమైన లక్ష్యాలు, గణాంకాలు ఉన్నాయని, అవసరమైతే వాటిని సభ ముందుంచుతామని అన్నారు. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరే విధంగా పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం హామీలు అమలు చేయడం లేదని చెప్పడం రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న ప్రయత్నమని అన్నారు. వాస్తవాలను వక్రీకరించి ప్రజల్లో అపోహలు కలిగించేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజలకు స్పష్టత ఇవ్వడం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు.

ఇదే సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా మాట్లాడారు. గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు నిర్మాణాత్మక సూచనలు ఇస్తారని ఆశించామని, అయితే అలాంటి చర్చ కనిపించలేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన సూచనలు ఇవ్వడం ప్రతిపక్ష బాధ్యత అని పేర్కొన్నారు.


కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయి పార్టీ అని శ్రీధర్‌బాబు తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లడం తమకు సహజమేనని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలవడం అవసరమైతే ఎన్నిసార్లయినా ఢిల్లీకి వెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి అవసరమైన నిధులు, ప్రాజెక్టులు సాధించడమే తమ లక్ష్యమని చెప్పారు.

ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నాయకులు కూడా గతంలో ఎన్నోసార్లు ఢిల్లీకి వెళ్లారని శ్రీధర్‌బాబు గుర్తు చేశారు. అప్పుడు అది తప్పు కాదని, ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు వెళ్లడం తప్పుగా చూపించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సమన్వయం అవసరమని, దానిలో ఎటువంటి రాజకీయాలు చూడకూడదని అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలనకు కట్టుబడి ఉందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతమైన అమలు ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నామని తెలిపారు. ప్రతిపక్షం విమర్శలు చేయడం సహజమే అయినప్పటికీ, అవి వాస్తవాల ఆధారంగా ఉండాలని సూచించారు.

శాసనసభలో జరిగిన ఈ చర్చలో ప్రభుత్వం తన పనితీరును గణాంకాలతో సమర్థించుకోవడంతో పాటు ప్రతిపక్ష ఆరోపణలకు సమాధానమిచ్చింది. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని ప్రభుత్వం పునరుద్ఘాటించింది. ప్రజలకు అందుతున్న లబ్ధులపై స్పష్టమైన వివరాలు వెల్లడించడం ద్వారా అపోహలను నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని స్పష్టం చేసింది.

మొత్తంగా, శాసనసభ వేదికగా ప్రభుత్వం తన సంక్షేమ కార్యక్రమాల ప్రభావాన్ని వివరించడంతో పాటు ప్రతిపక్ష విమర్శలను ఖండించింది. ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడమే తమ ప్రధాన లక్ష్యమని, అందుకోసం తీసుకుంటున్న చర్యలను కొనసాగిస్తామని ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు.





## ఘనంగా కొండాపూర్ మండల్ కాంగ్రెస్ ఇఫ్తార్ విందు పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి

**కొండాపూర్ మార్చి 17(ప్రజాక్షేత్రం):**

కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో మల్కాపూర్ గ్రామంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో మైనారిటీ సోదరులు పాల్గొని ప్రార్ధనలు చేసారు. టీజీఐఐసీ చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం సహనానికి పవిత్రతకి చిహ్నామని,ఇఫ్తార్ విందులు ప్రజలందరి మధ్య ప్రేమ సౌభ్రాతృతవాలు పెంచుతాయని చెప్పారు. మల్కాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీ మామిడిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ మల్కాపూర్ గ్రామ ముస్లిం ప్రజలందరికి ముందస్తు రంజాన్ శుభకాంక్షలు తెలియజాశారు. గ్రామ ఉప సర్పంచ్ శ్రీ ప్రవీణ్ జోగన్నగారి మాట్లాడుతూ ఈ రంజాన్ మాసములోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని. పవిత్రముగా ఉండడం,సత్య నిష్ఠతో ఉండడం రంజాన్ ఉపవాసాల సందేశమని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాని నిర్వహించే అవకాశం నా మిత్రుడు సర్పంచ్ కు నాకు రావడం మా అదృష్టమని తెలియజేశారు.ఈ కార్యక్రమములో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ ప్రభు గారు, కాంగ్రెస్ నాయకులు నరసింహా రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్, మోహన్,ఆంజనేయులు వివిధ గ్రామాల సర్పంచులు ప్రశాంత్ గౌడ్,అశోక్,రత్నం,కిషన్,సతీష్ మల్కాపూర్ గ్రామ వార్డుమెంబర్లు అజ్గార్,లక్ష్మణ్,ఫహీం, అనంతయ్య,నారాయణ, దశరథ్,వెంకట్,రత్నం,సందీప్, నరేష్,అనిల్,ప్రవీణ్ పాల్గొన్నారు.

## చీరాలలో గోమాత తరలింపు యత్నం – స్థానికుల్లో ఆందోళన

**చీరాల, మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

చీరాల పట్టణంలోని వేణుగోపాల్ స్వామి ఆలయం వెనుక భాగంలో గోమాతను అనుమానాస్పదంగా వ్యాన్‌లో ఎక్కించి తీసుకెళ్లేందుకు ప్రయత్నించిన ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది. స్థానిక గోభక్తులు, గోపరిరక్షకులు గమనించి వెంటనే ఆ వ్యక్తులను ఆపేందుకు ప్రయత్నించారు. గోమాతను ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకపోవడంతో అనుమానం వ్యక్తమైంది. ఈ క్రమంలో 112 పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేలోపే, వ్యాన్‌తో వచ్చిన వ్యక్తులు అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. అయితే, వ్యాన్ నంబర్ డిస్ప్లేలో స్పష్టంగా కనిపించినట్లు గోభక్తులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, గోమాతలను అక్రమంగా తరలించే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చీరాల గోపరిరక్షణ సమితి అధికారులను కోరింది. చట్టంపై తమకు నమ్మకం ఉందని వారు పేర్కొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుడు కల్యూరియాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: సి ఐ టి యు

**వలిగొండ మార్చి 17(ప్రజాక్షేత్రం):**

అకస్మాత్తుగా మరణించిన కె ర్చి పెల్లి గ్రామ పంచాయితీ వాటర్ మెన్ కల్యూరి యాదయ్య కుటుంబాన్ని కి ఐదు లక్షల ఎక్స్ గ్రేసీయా ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం రోజున కేర్చుపల్లి లో వాటర్ మెన్ కల్యూరియాదయ్య మృతదేహంపై పుష్ప మాల వేసిశ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ కే ర్చుపల్లి గ్రామంలో వాటర్ మెన్ గా కలుకూరి యాదయ్య గత 31 సంవత్సరాల నుండి పనిచేసిఊరి కి సేవలు అందించారు. మల్టీపర్పస్ విధానం వచ్చిన తర్వాత వి ర్ల గడ్డలో రోడ్లన్నీ శుభ్రం చేస్తూ మోరీలు క్లీన్ చేస్తూ వాటర్ మెన్ గా గూడానికి సేవలు చేశారని వారి మరణం గ్రామపంచాయతీ కి తీరని లోటుఅని ఆవేదన వ్యక్తం చేశారు. యాదయ్య గారు వృద్ధాప్యంవచ్చినప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపైచేసే ఉద్యమాలు లో చురుకుగా పాల్గొనే వారని అన్నారు. అకస్మాత్తుగా మరణించినటువంటి యాదయ్య కుటుంబానికి ప్రభుత్వం ఐదు లక్షల ఎక్స్ గ్రేసీయ్ చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ మల్లేశం, రైతు సంఘం నాయకులు కందటి సత్తిరెడ్డి, గ్రామస్తులు సత్తిరెడ్డి నరసింహ, గ్రామ పంచాయతీ కార్మికులుస్వామి యాదయ్య, యాదమ్మ, గ్రామస్తులు కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఎమ్మార్వో కార్యాలయం ముందు బీజేపీ ధర్నా

**వలిగొండ మార్చి 17(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండలో ఎమ్మార్వో కార్యాలయం ముందు బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతు బంధు, రుణమాఫీ ఆలస్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొందరు కోర్టులను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు.



# డ్రగ్ టెస్టుకు సీఎం సిద్ధం.. మరి కేటీఆర్ సిద్ధమా?

**మొదటిపేజీ తరువాయి**

వ్యక్తం చేస్తూ.. గత పదేళ్లలో గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలు విస్తృతంగా వ్యాపించాయని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాను డ్రగ్ టెస్టుకు సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తానని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిద్ధమా? అని మహేష్ గౌడ్ సవాల్ విసిరారు.
'మీరు మీ నాయకుడిని డ్రగ్స్ టెస్టుకు తీసుకురండి. నేను మా సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తాను' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటీవల డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్‌కు చెందిన ఒక నాయకుడు పట్టుబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ పార్టీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రశ్నించారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు సరైన సందేశం ఇవ్వాల్సిన బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. డ్రగ్స్ సమస్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కోరారు. డ్రగ్స్ కేసుల్లో ఎంత పెద్దవారైనా వదిలే ప్రసక్తే లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులకు బీఫారమ్ ఇచ్చే ముందు డ్రగ్స్ టెస్టులు చేయాలని సూచించారు. కొందరు నాయకులు డ్రగ్స్ వ్యాపారంలో నేరుగా పాల్గొంటున్నారనే ఆరోపణలు కూడా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. గాంధీ విగ్రహం అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. మూసీ నది పరిస్థితిపై కూడా స్పందిస్తూ.. అభివృద్ధి లేకపోతే పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి, దేశానికి సేవ చేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం తాత్కాలికమేనని, ప్రజలు వాస్తవాలను గుర్తిస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వంద సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.





# నేను పార్టీ వీడతానని సంజయ్‌కు చెప్పానా?..

- **మా పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టాడు!**
- **తనతో కలిసి పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే ఆఫర్ ఇచ్చారు**
- **సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని స్పీకర్ అంటున్నారు**
- **నాకు ఆఫర్ ఇవ్వడానికి సంజయ్ ఎవరు?**
- **నేను పార్టీ వీడతానని ఆయనకు చెప్పానా?**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తనతో కలిసి పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనకు ఆఫర్ ఇచ్చాడని సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చెప్పారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు?, తనను ఎలా కలిసి రమ్మంటారని మండిపడ్డారు. సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని స్పీకర్ అంటున్నారని.. కాంగ్రెస్‌లో కలిసి పనిచేయాలని సంజయ్ అంటున్నారన్నారు. తనకు ఆఫర్ ఇవ్వడానికి సంజయ్ ఎవరు? అని.. తాను పార్టీ వీడతానని ఆయనకు చెప్పానా? అని ప్రశ్నించారు. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా? అని.. తమ పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయే అని జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు.
ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నిన్న అసెంబ్లీ లాబీల్లో చేసిన వ్యాఖ్యలపై జీవన్ రెడ్డి స్పందించారు. 'జగిత్యాల ఎమ్మెల్యే తనతో కలిసి పనిచేయాలని నాకు ఆఫర్ ఇచ్చారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు.. నన్ను ఎలా కలిసిరమ్మంటున్నారు. స్పీకర్ ఏమో సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని అంటారు.. సంజయ్ ఏమో కాంగ్రెస్‌లో కలిసి పని చేయాలని అంటారు. సంజయ్ ఎవరు నాకు ఆఫర్ ఇవ్వడానికి?. నేను పార్టీ వీడతనాని ఆయనకు చెప్పానా?. వీడాలని కోరుకోవడం లేదని ఎలా అంటారు?. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా?. మా పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయ్. ఏ పార్టీనో ముందు నువ్వు తేల్చి చెప్పు సంజయ్. నువ్వు ఎవరు కలిసి పనిచేయాలని అంటావు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం ఎంత బాధగా ఉంటది?. ఎంత బాధ ఎంత ఇబ్బందిగా ఉంటే పార్టీ వీడాలనే నిర్ణయం తీసుకుంటామో అర్థం చెస్కోవాలి' అని జీవన్ రెడ్డి అన్నారు.
'నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితం నాది. బలహీన వర్గాల మహిళకు కేటాయించిన చైర్మన్ సీట్ నుంచి అడబిడ్డను దించేశావు. సంజయ్ చదువుకున్న వాడు, చట్టం కూడా తెలుసు. జగిత్యాల అభివృద్ధి కోసం అని 20 నెలలుగా చెబుతున్నారు. యావర్ రోడ్డు విస్తరణ ఏమైంది సంజయ్. యావర్ రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగం కాదా?. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌళిక సదుపాయాలు అభివృద్ధిలోలేవా?.నేను తీసుకునే ప్రతీ నిర్ణయం రాజ్యాంగ బద్ధంగా ఉంటుంది. రాజ్యాంగాన్ని పాటించని వ్యక్తి నాకు నీతులు చెప్తున్నాడు. నేను కాంగ్రెస్లోనే ఉండాలని అనుకుంటున్నా.కానీ ఉండే పరిస్థితులు తేకపోతే ఏమి చేస్తాం. ఇంట్లో వుడుము వస్తే ఇల్లు ఇడిచి పెడతాం.. అలాగే సంజయ్ ఉడుము లాగా వచ్చి కాంగ్రెస్లో చేరాడు. ప్రజలు ఎవరికి ఏ బాధ్యత ఇస్తేఅది నిర్వర్తించాలి. ప్రజలు ఇచ్చిన బాధ్యత నిర్వర్తించకుండా ఉంటే వారు ఆ పదవికి అనర్హుడు' అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.
'నేను ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. కాంగ్రెస్‌ని వదిలిపెట్టడానికి సంజయ్ కారణం అవుతారు. సంజయ్‌ని ఎవరు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. కాంగ్రెస్‌లోని మిత్రులు ఈ విషయంలో మాట్లాడుతున్నారు. నాకు కార్యకర్తల అభిప్రాయాలు ముఖ్యం. కాంగ్రెస్ అధిష్టానంది కూడా బాధ్యతే. నేను పార్టీని వీడటంలో సంజయ్‌ది ఒక్కటే పాత్ర కాదు. ఆరు గ్యారంటీల అమల్లో జాప్యం ఉంది.. అసంతృప్తి ప్రజల్లో ఉంది. నేను పార్టీని వీడితే పార్టీ అగుతుందా?, ఒక్కడు పోతే ఆగదు. కాంగ్రెస్లోకి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే పరిష్కారం. పార్టీ వారిని దూరం పెడుతుందా?. అలా అయితే కాంగ్రెస్లో సమస్యకు పరిష్కార మార్గం వచ్చినట్టే' అని జీవన్ రెడ్డి సూచించారు.



## మామిళ్ల ఆనంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సదాశివపేట టౌన్ మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

సదాశివపేట పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన నివాసంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన మామిళ్ల ఆనంద్ (నందు) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మామిళ్ల ఆనంద్‌ను శాలువాతో సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, మామిళ్ల ఆనంద్ సమాజ సేవలో ముందుండి పనిచేస్తూ మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయనకు భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.ఆర్ యువసేన సభ్యులు మొయిజ్, జబ్బార్,మనోజ్, తాలెల్మ రాము, రాగం అనిల్,మనోజ్,అఖిల్, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాన్సువాడలో దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ క్యాంపు

**కామారెడ్డి జిల్లా మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల కేంద్రంలోని భవిత సెంటర్లో ఫిజియోథెరపీ క్యాంపు మంగళవారం నిర్వహించారు.డాక్టర్ గంగాధర్ దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎంఈఓ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం దివ్యాంగ విద్యార్థులకు డాక్టర్ సలహాలతో వ్యాయామం చేయించాలని తల్లిదండ్రులకు సూచనలు చేశారు. రిసోర్స్ టీచర్ వెంకట పద్మ, ప్రత్యేక ఉపాధ్యాయులు అనిల్,రవీందర్ కూడా పాల్గొన్నారు.





## విద్యుత్ కోతలను అరికట్టాలి...

- **సిపిఎం...**

**వలిగొండ మార్చి 17(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం విద్యుత్ కోతల వల్ల రైతుల మోటార్లు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని విద్యుత్ కోతలను అరికట్టి నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి. మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు లు డిమాండ్ చేశారు మంగళవారం రోజున గోపరాజుపల్లి గ్రామంలో ఇంటింటి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కోతల వల్ల రైతుల ట్రాన్స్ఫార్మర్లు మరియు మోటార్లు కాలిపోతున్నాయని దీంతో రైతాంగం అంతా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విద్యుత్ కోతలను అరికట్టి నిరంతరాయంగా సరఫరాను అందించాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పెన్షన్లను పెంచడంతోపాటు అర్హులందరికీ పెన్షన్లు అందిస్తామని చెప్పిన మాటలు అమలకు నోచుకోలేదని అన్నారు అనేకమంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు రెండున్నర సంవత్సరాలుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం నూతన పెన్షన్ల మంజూరులో వైఫల్యం చెందిందని విమర్శించారు వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు పెంచి ఇస్తామని చెప్పిన హామీ నీటి మీద మూటలాగా తయారైందన్నారు వెంటనే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు గోపరాజుపల్లి పాల సెంటర్ నుండి మూసికి వెళ్లి రోడ్డు మంజూరు అయిందని చెప్పిన మాటలు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు వెంటనే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని,వేములకొండ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గోపరాజుపల్లి నుండి దుప్పెల్లి వరకు అసంపూర్తిగా ఆగిపోయిన బీటీ రోడ్డు వెంటనే నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ, సహాయ కార్యదర్శి సలిగంజి రాజయ్య,నాయకులు గాజుల మల్లయ్య,రుద్రపల్లి లింగయ్య,సలిగంజి నరసింహ,రుద్రపల్లి రామలింగం ,సలిగంజి నవీన్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు





## మామిళ్ల ఆనంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సదాశివపేట టౌన్ మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

సదాశివపేట పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన నివాసంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన మామిళ్ల ఆనంద్ (నందు) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మామిళ్ల ఆనంద్‌ను శాలువాతో సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, మామిళ్ల ఆనంద్ సమాజ సేవలో ముందుండి పనిచేస్తూ మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయనకు భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.ఆర్ యువసేన సభ్యులు మొయిజ్, జబ్బార్,మనోజ్, తాలెల్మ రాము, రాగం అనిల్,మనోజ్,అఖిల్, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## డిజిటల్ సెన్సస్‌కు సిద్ధం కావాలి.

- తప్పులేని జనాభా గణనకు అధికారుల అవగాహన కీలకం.
- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.

**వనపర్తి,మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

దేశాభివృద్ధికి కీలకమైన జనాభా గణనను తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్ సూచించారు. వనపర్తి ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా సెన్సస్ ఛార్జ్ అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. దాదాపు 15 సంవత్సరాల తర్వాత చేపడుతున్న ఈ జనాభా గణనలో పొరపాట్లకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. తెలంగాణలో జనాభా గణనను రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడత మే 11 నుంచి జూన్ 9 వరకు, రెండో విడత 2027 ఫిబ్రవరిలో చేపట్టనున్నట్లు వివరించారు. డిజిటల్ విధానంలో తొలిసారి. భారతదేశ చరిత్రలో తొలిసారిగా జనాభా గణనను డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు ఖీమ్యా నాయక్ తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 అర్ధరాత్రి వరకు స్వయంగా ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకునే 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' సౌకర్యం అందుబాటులో ఉంటుందని చెప్పారు. 24 గంటలు పనిచేసే ఈ విధానంలో యజమాని తన మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా అధికారిక పోర్టల్‌లో లాగిన్ అయి ఇంటి, కుటుంబ సభ్యుల, ఆస్తుల వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. స్వయంగా నమోదు చేసిన వివరాలు ప్రత్యేక ఐడీ ద్వారా భద్రపరచబడతాయని, అనంతరం జనాభా గణన అధికారి ఇంటికి వచ్చినప్పుడు ఆ వివరాలను ధృవీకరించి తుది సమర్పణ చేస్తారని వివరించారు. అప్పుడు మాత్రమే ఆ వివరాలు శాశ్వతంగా నమోదు అవుతాయని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ స్వయంనమోదు విధానాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య,సీపీఓ హరికృష్ణ,డీపీఓ రఘునాథ్ రెడ్డి, ఏడి మత్స్య శాఖ లక్ష్మప్ప, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## షాబాద్ యువకుడికి కరాటే ఫస్ట్ డాన్ గౌరవం

**షాబాద్ మార్చి 17(ప్రజాక్షేత్రం):**

షాబాద్‌లోని పి ఆర్ ఆర్ స్టేడియం & కాలేజ్‌లో గత నాలుగున్నర సంవత్సరాలుగా కరాటే శిక్షణ పొందుతున్న ఎస్. ధరహాస్ ప్రతిభ కనబరిచి కరాటే బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ సాధించాడు. ఈ సందర్భంగా షాబాద్ పోలీస్ స్టేషన్‌లో కాంతారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్,కరాటే మాస్టర్ & కోచ్ నర్సింలు ధరహాస్‌కు ఫస్ట్ డాన్ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సమ్మెట పూర్ణ చంద్ర,ఈర్లపల్లి మహేష్ పాల్గొని ధరహాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# 10 రోజుల్లో మెడికల్ కాలేజీ కొత్త భవనంలో తరగతులు ప్రారంభం.

- పనులు వేగవంతం చేయాలి
- కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం.
- యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలన
- ప్రణాళిక బద్ధం గా నిర్మాణ పనులు చేపట్టాలి.

**వనపర్తి,మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ వైద్య కళాశాల కొత్త భవనంలో వచ్చే పది రోజుల్లోనే విద్యార్థులకు తరగతులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఆయన మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న ఫినిషింగ్ పనులను పరిశీలించారు. భవనంలోని పలు విభాగాలను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రస్తుత భవనం నుంచి అవసరమైన పరికరాలను త్వరితగతిన కొత్త భవనానికి తరలించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. కొత్త భవనంలోనే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భవనంలో ఎటువంటి లీకేజీలు లేకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రతి గదికి నంబర్లు ఏర్పాటు చేయడంతో పాటు కళాశాల ఆవరణలో సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం తరగతి గదులు, ప్రయోగశాలల్లో అవసరమైన అన్ని పరికరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరలోనే భవనానికి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి, భవనాల మ్యాప్‌ను అధ్యయనం చేశారు. పనులు ప్రణాళిక ప్రకారం కొనసాగించాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, ఆర్ అండ్ బి కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్య నాయక్, ఈడబ్ల్యూ ఐడీసీ కార్యనిర్వాహక ఇంజనీర్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.











## హనుమాన్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలి.

- అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో వినతి.

**కామారెడ్డి జిల్లా మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు దినం ప్రకటించాలని కోరుతూ మంగళవారం అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ విభాగం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవో అధికారిని వసంతకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.అన్ని గ్రామాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రజలందరూ కలిసి జరుపుకునే అతిపెద్ద హిందువుల పండుగ హనుమాన్ జయంతి అని అలాంటి పండుగకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని అధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో వసంత సానుకూలంగా స్పందిస్తూ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపుతామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ విభాగం గురుస్వాములు అంబిలిపూర్ రాజు స్వామి,పాలకుర్తి దత్తు స్వామి,తేలి మహేష్ కుమార్ స్వామి,కల్లేటి వెంకటరమణ స్వామి,దాసరి సతీష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## పాండేశ్వర్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే మేఘారెడ్డి సంతాపం.

**వనపర్తి,మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి భర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండేశ్వర్ రెడ్డి మృతి పట్ల వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ఆయన మృతి చెందడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుమారుడు యుగంధర్ రెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పాండేశ్వర్ రెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఖిల్లాఘణపురం మండలానికి చెందిన నాయకులు సాయి చరణ్ రెడ్డి,రంగాపురం రామచంద్రారెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## చీరాలలో మధ్యాహ్న భోజన పథకంపై ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**చీరాల,మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

చీరాలపట్టణంలోనిఎన్ఆర్‌పియంబాయ్స్‌హైస్కూల్లోఅమలవుతున్నడొక్కాసీతమ్మమధ్యాహ్నభోజన పథకాన్నిస్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజనం రుచికరంగా మరియు నాణ్యతతో ఉన్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలో సక్రమంగా అమలు అవుతున్నందుకు హెడ్మాస్టర్ సాల్మన్ రాజు మరియు ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు.

## బాపట్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన

**బాపట్ల,మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

బాపట్ల జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల టౌన్ ఫ్లైఓవర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం సమీపంలో జరిగిన ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ, చైర్మన్ బిఆర్ నాయుడు చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుతోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. చైర్మన్ బిఆర్ నాయుడిని తక్షణమే పదవి నుండి తొలగించి, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో బాపట్ల జిల్లా అధ్యక్షుడు మెరుగు నాగార్జున, బాపట్ల నియోజకవర్గ ఇంచార్జి కోన రఘుపతి, రేపల్లె నియోజకవర్గ ఇంచార్జి పీటా నాగ మోహన్ కృష్ణ, అద్దంకి నియోజకవర్గ ఇంచార్జి చింతలపూడి అశోక్ కుమార్, వేమూరు నియోజకవర్గ ఇంచార్జి వరకుటి అశోక్ బాబు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# అనుమతి గృహానికి...నిర్మాణం వ్యాపారానికి!

- కాప్రా సర్కిల్‌లో అక్రమాలకు అడ్డుకట్ట ఎప్పుడు?
- అధికారుల వైఖరి “కర్ర విరగకుండా పాము చావాలి”
- రాజకీయ అండతో దూకుడు ఫిర్యాదులకూ స్పందనలేక స్థానికుల ఆవేదన








**కాప్రా,మార్చి 17(ప్రజాక్షేత్రం):**

కాప్రా సర్కిల్ పరిధిలోని డా.ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని పద్మశాలి టౌన్‌షిప్‌లో నిబంధనలను బేఖాతరు చేస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. స్టిల్ట్ ప్లస్-2 రెసిడెన్షియల్ అనుమతి తీసుకున్న నిర్మాణదారుడు, అదే అనుమతితో మినీ కమర్షియల్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం, అనుమతులు కేవలం నివాస గృహానికి మాత్రమే ఉన్నప్పటికీ, భవనాన్ని వ్యాపార అవసరాలకు అనుగుణంగా నిర్మిస్తున్నారు. దీంతో కాలనీలో ట్రాఫిక్ సమస్యలు,పార్కింగ్ ఇబ్బందులు తలెత్తే అవకాశముందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోవడం లేదని, ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో నిర్మాణదారుడు ధైర్యంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నాడని విమర్శిస్తున్నారు. అధికారుల వైఖరి “కర్ర విరగకుండా పాము చావాలి” అన్నట్టుగా ఉందని, స్పష్టమైన ఉల్లంఘనలపై కూడా కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత విభాగాలు స్పందించి,నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలను నిలిపివేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.



## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సమేల్ ఇంటిపై దాడి చేసిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూశే గం భూమయ్య మాదిగ

**కామారెడ్డి జిల్లా మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

కామారెడ్డి జిల్లా తుంగపర్తి ఎమ్మెల్యే మందుల సమెల్ నివాసం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడి చేసిన వారిపై కఠిన చర్య తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాలు మేరకు ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు రూశే గం భూమయ్య మాదిగ మాట్లాడుతూ హైదరాబాద్ బోడు ఉప్పల్లో ఉన్న ఎమ్మెల్యే మందుల సామిల్ ఇంటిపై ఆయన అసెంబ్లీకి వెళ్లిన సమయాన్ని గమనించి కొందరు వ్యక్తులు కోడి గుడ్లు టమాటలు రాళ్లతో ఇంటిలో ఉన్న వారికి భయభ్రాంతులకు గురి చేశారు ఈ దాడికి బీజేపీ కేంద్ర సహాయక మంత్రి అయిన బండి సంజయ్ మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు హిందూ మతం పేరుతో దళితులపై ఏ గ్రంథంలో రాయబడి ఉందని బండి సంజయ్ సమాధానం చెప్పాలి ప్రశ్నించారు తెలంగాణ లో రాజకీయ ప్రయోజనాల కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే దళిత సంఘాలు తగిన విధంగా స్పందిస్తాయని హెచ్చరించారు ఎమ్మెల్యే మందుల సామిల్ ఏవైనా అభ్యంతరాలు ఉంటే బహిరంగంగా చర్చకు రావాలని సవాలు ఇచ్చారు బిజెపి కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి చెప్పకపోతే ఈ ఘటనను దళిత వర్గాల అవమానంగా పరిగణించి ఎమ్మార్పీఎస్ తరపున కార్యచరణ చేపడుతామని హెచ్చరించారు దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్య తీసుకోవాలని క్రిమినల్ కేస్ పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కామరెడ్డి జిల్లా అధ్యక్షులు రుశే గం భూమయ్య మాదిగ నియోజకవర్గ ఇన్చార్జ్ యాదవరావు మద్నూర్ మండల అధ్యక్షులు శంకర్ మాదిగ పెద్ద కోడాఫ్ గల్ మండల అధ్యక్షులు సర్వల రవీందర్ మాదిగ జుక్కల్ మండల అధ్యక్షులు మారుతి మాదిగ పిట్లం మండల అధ్యక్షులు మైపల్ మాదిగ సీనియర్ నాయకులు భూమయ్య మాదిగ మారుతి సార్ రవి మాదిగ మండేవ్ మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆఫ్-సైట్ మాక్ డ్రిల్ అవగాహన సదస్సులో పాల్గొన్న చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్

**నర్సంపేట మార్చి 17 (ప్రజాక్షేత్రం):**


వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ TM అవినాష్, O&M TEAM రాజేందర్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆఫ్ సైట్ మాకు డ్రిల్ అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ గారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ గారు మాట్లాడుతూ ఆఫ్‌సైట్ మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్మెంట్ మరియు ఫైర్ సేఫ్టీ ఇంజనీరింగ్ అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పరిశ్రమల్లో కర్మాగారం లోపల లేదా గృహ నివాసంలో గ్యాస్ లీకేజీ లాంటి ప్రమాదం లేదా భారీ అగ్నిమాపక ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు సమస్యను ఎదుర్కొని ఎలా సురక్షితంగా బయటపడాల్లో ఒక అవగాహన అనేది వస్తుందని ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించేందుకు ఇలాంటి మాక్ డ్రిల్స్ ఎంతో ఉపయోగపడతాయని అని అన్నారు. అదేవిధంగా పోలీస్, ఫైర్ సర్వీస్, వైద్య బృందాలు, మరియు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్,టౌన్ ఎస్సై గూడ అరుణ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్,మాదాసి రవి,పొన్నాల మనీషాప్రకాష్,ములుకల వినోద సాంబయ్య,కొంపల్లి వీణవిజేందర్ రెడ్డి,వేల్పుల శ్రీలత,ఇస్లావత్ రామగోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట మార్చి 17(ప్రజాక్షేత్రం):**

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నందు అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్య బాధితుల నుంచి వచ్చిన 65 ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేశారు



## సీనియర్ స్వాతంత్ర సమరయోధుడు మునీపల్లి రామచంద్రయ్య కన్నుమూత

**సదాశివపేట టౌన్ మార్చి 17 (ప్రజాక్షేత్రం)**

సదాశివపేట ప్రాంతానికి చెందిన సీనియర్ స్వాతంత్ర సమరయోధుడు మునీపల్లి రామ చంద్రయ్య గారు (98) ఈరోజు పరమపదించారు. స్వాతంత్ర సమరంలో ఆయన చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. ఆయన మరణంతో ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్వాతంత్ర సమరయోధుడు మునిపల్లి రామ చంద్రయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్. స్వాతంత్ర సమరయోధులు మునిపల్లి రామచంద్రయ్య లాంటి పోరాట యోధులు పుట్టుక రావాలి, స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చాలి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో స్వాతంత్ర సమరయోధుడు మునపల్లి రామచంద్రయ్య తేది:16032026 రోజున స్వర్గీకృతులైనారు.ఈరోజు స్వతంత్రసమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య స్వగృహం వద్ద వారి యొక్క పార్థీవదేహానికి జాతీయ జెండాతో ,పూలమాలలతో నివాళులు అర్పించిన సదాశివపేట పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం దేశ స్వాతంత్ర కోసం అహర్నిశలు పోరాడినటువంటి స్వతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య లాంటి యోధులు పుట్టుకరావాలని, వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు.అదేవిధంగా ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ స్వతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య మృతదేహానికి పూలమాలలు వేసి వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపారు, ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చడం కోసం ఎల్లప్పుడూ స్వాతంత్ర సమరయోధుల బాటలో నడుస్తామని తెలియజేశారు.స్వతంత్ర సమరయోధుడు మునిపల్లి రామచంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సిహెచ్ ఈశ్వర్ గౌడ్,శంకర్పల్లి శ్రీనివాస్ గౌడ్,ఎర్ర సూర్య గౌడ్,హనుమంతు, శ్రీనివాస్ గౌడ్,సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.





## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో అంగరంగ వైభవంగా 56వ వార్షికోత్సవం

- ముఖ్య అతిధి గా సర్పంచ్ మందా నాగరాజు

**బూర్గంపాడు మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

బూర్గంపాడు మండలం లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 56వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ మంద నాగరాజు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ శిశు మందిర్ పాఠశాల లో నాణ్యమైన విద్యను అందిస్తారని, విద్యతో పాటుగా సంప్రదాయాలను నేర్పుతూ మంచి జీవన శైలిని అందిస్తారని, ఇంత చిన్న వయసులో పిల్లలు చాలా చక్కని ప్రదర్శన చేసారని, పిల్లల కళా నపుణ్యం చూసిన తర్వాత నా మనసు కు ప్రశాంతతను ఇచ్చిందని, ఇకముందు నేను ఈ పాఠశాల కు వస్తూ ఉంటాను, పాఠశాల కు కావలసిన ఎటువంటి సహాయం అయిన చేస్తాను అని అన్నారు. విశిష్ట అతిథులు గా యన్ సి హెచ్. కృష్ణమాచార్యులు, చింతకింది కృష్ణమూర్తి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్,వై వెంకటేశ్వర్లు,ఎలగల కామేశ్వరరావు,బిజ్జం అశోక రెడ్డి,పాఠశాల కార్యదర్శి పొదిల పుల్లయ్య,కోశాధికారి పొదిలా హిమవంతు,విభాగ కార్యదర్శి పిల్లి రాజేశ్వరరావు, వాసవి క్లబ్ ప్రవీణ్,జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజా శ్రీనివాస్,ప్రధాన ఆచార్య రెడ్డి నాగమల్లిశ్వరి,ఆచార్య బృందం, విద్యార్థి విద్యార్థులు,పోషకులు, హితేషుకులు,ప్రబంధ కారిని సభ్యులు అందరూ పాల్గొన్నారు.



## మున్సిపల్ అభివృద్ధికి అందరు సహకరించి పని చెయ్యాలని
# దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపు.






**కొత్తకోట మున్సిపాలిటీ మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

కొత్తకోట మున్సిపల్ కార్యాలయం లో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో స్థానిక మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లతో కలసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా డ్రైనేజీ,స్ట్రీట్ లైట్స్,ట్రాఫిక్,పారిశుద్ధ్య నిర్వహణ పనులు,సీసీ రోడ్లు,త్రాగునీరు, విద్యుత్,మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల తరువాత ఈ మొదటి జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో నూతనంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం,దీవెనలతో గెలిచినా మీరు మంచి పనులు, ప్రజలకు సేవ చెస్తే మీ పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందని తెలిపారు.నిబద్ధత,క్రమశిక్షణ తో పని చేయాలి. భవిష్యత్తు తరానికి ఆదర్శంగా నిలువాలని చెప్పారు. ఎన్నికల సమయంలో మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజల ఇబ్బందులు తీర్చడానికి నిరంతరం కృషి చేయండి,నా వంతు పూర్తి సహకారం అందజేస్తా, అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి ఇటీవలే 17 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి, నిన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రితో చర్చించడం జరిగింది.నిధులు కేటాయించడానికి ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని,నీటి సమస్యలు తలెత్తకుండా, అధికారులు,ప్రజాప్రతినిధులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.నీటి సమస్యలను తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది,దాని కోసం ఎన్ని నిధులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.6 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి,2 కోట్ల రూపాయల నిధులతో పార్కుల డెవలప్మెంట్ కు నిధులు కేటాయించామని తెలిపారు.రూ.1 కోటి 50 లక్షల నిధులతో స్ట్రోమ్ వాటర్, డ్రైన్ల నిర్మాణానికి,5 కోట్ల నిధులతో చేనగ చెరువు కట్ట పై, వెంకటగిరి రహదారిపై సంత బజార్ ఏర్పాటు చేయడంతో పాటు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి బ్యూటీఫికేషన్ పనులు నిర్వహిస్తామని తెలిపారు.డివైడర్ పై కొనో కార్పస్ మొక్కలను తొలగించి, బ్యూటీఫికేషన్ పనులు చేపడతామని పేర్కొన్నారు. విద్యుత్ లైన్ల కు సంబంధించి, ఐరన్ పోల్స్ పూర్తిగా తీసివేసి,కొత్త పోల్స్ త్వరలో వేస్తామని తెలిపారు. కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు,కొత్తకోట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ,వైస్ చైర్మన్ పల్లవి సునీత,కౌన్సిలర్లు అఖిల, సుధారెడ్డి,బోయోజ్,అయ్యన్న, రవీందర్ రెడ్డి,తిరుపతి,మురళి, చంద్రకాంత్, సంజీవుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్‌లో హైడ్రా భారీ చర్యలు... కబ్జాల చెర నుంచి శ్మశాన భూమి విముక్తి




- **9 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్...హెచ్చరిక బోర్డులు ఏర్పాటు**
- **ఏడాది పాటు సాగిన పోరాటానికి ఫలితం...ఉప్ప జస్వంత్‌కు విజయ ఘడియ**
- **ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**కుత్బుల్లాపూర్,మార్చి 17 (ప్రజాక్షేత్రం):ప్రగతి నగర్**

దశాబ్దాలుగా ప్రగతినగర్ ప్రజలను వేధిస్తున్న శ్మశానవాటిక సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం దొరికింది. అంబీర్ చెరువు బఫర్ జోన్ పరిధిలోని సర్వే నెంబర్ 103లో ఉన్న 9 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాదారుల చెర నుంచి బయటపడింది. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఐపీఎస్ సత్వర జోక్యంతో మంగళవారం ఆ భూమి చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

లక్షన్నర జనాభా ఉన్న ప్రగతినగర్‌లో అంత్యక్రియలకు సరైన స్థలం లేకపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు "ఫర్ ఏ బెటర్ సొసైటీ" వ్యవస్థాపకుడు ఉప్పు జస్వంత్ ఏడాది పాటు నిరంతర పోరాటం సాగించారు.

**ఏడాది పోరాటం...**

**అధికార యంత్రాంగం కదిలింది**

2025 ఫిబ్రవరి నుంచి ప్రజావాణి, కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖల చుట్టూ తిరుగుతూ జస్వంత్ నిరంతరం ఫిర్యాదులు చేశారు. పలుమార్లు నోటీసులు, జాయింట్ ఇన్స్పెక్షన్లు, సర్వేలు జరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. చివరకు 2026 మార్చి 2న హైడ్రా కమిషనర్‌కు సమగ్ర ఫిర్యాదు చేయడంతో పరిస్థితి మారింది.

ఇరిగేషన్ శాఖ సర్వేలో ఈ భూమి అంబీర్ చెరువు బఫర్ జోన్‌లో భాగమని, గత 30 ఏళ్లుగా శ్మశానవాటికగా వినియోగంలో ఉందని నిర్ధారించారు.

**కబ్జాదారుల ఆగడాలకు చెక్**

ఇటీవల ఆక్రమణదారులు శ్మశానవాటికలో గేట్లు బద్దలుకొట్టి మాంసం మార్కెట్ ఏర్పాటు చేయడం స్థానికుల్లో ఆగ్రహం రేపింది. దీనిపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు.

**హైడ్రా చర్యలు–ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డులు**

జీవో ఎంఎస్ నెం.99 ప్రకారం హైడ్రా అధికారులు భూమి చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఇది జీహెచ్ఎంసీ స్థలమని, ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

**"ఇది ప్రజల విజయం"–ఉప్ప జస్వంత్**

"ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రజల కోసం నా పోరాటం ఆపలేదు. హైడ్రా కమిషనర్ వెంటనే స్పందించి భూమిని రక్షించడం ఆనందంగా ఉంది. ఇది ప్రగతినగర్ ప్రజలందరి విజయం," అని ఉప్పు జస్వంత్ తెలిపారు.

**స్థానికుల ఆనందం**

కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి రక్షణకు కృషి చేసిన జస్వంత్‌ను స్థానికులు ప్రశంసిస్తున్నారు. శ్మశానవాటిక సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.






# దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నీటి సమస్యకు చెక్!

- **ఎంపీ ఈటెల రాజేందర్ ఫండ్ తో 9 బోర్లు మంజూరు**
- **కాలనీ వాసుల సమస్యపై స్పందించిన బీజేపీ నాయకత్వం**

**కుత్బుల్లాపూర్ మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ ఫండ్ తో 9 బోర్లు మంజూరు కాగా, ఈరోజు బోర్ త్రవ్వక పనులు ప్రారంభమయ్యాయి. కాలనీలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న నీటి కొరత సమస్యకు ఇది శాశ్వత పరిష్కారం అవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. బోర్ల త్రవ్వకాలు పూర్తిఅయిన తర్వాత కాలనీ ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందుబాటులోకి వస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీజేపీ పార్టీ జనరల్ సెక్రటరీ విగ్నేష్, దుండిగల్ సర్కిల్ బీజేపీ ఉపాధ్యక్షులు నెంబర్ ఆంజనేయులు, ఆర్కే రాజకుమార్, బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్‌రూమ్ కాలనీలోని ఏడు బ్లాకులకు చెందిన ఏడు మంది ప్రెసిడెంట్లు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




# విశ్వబ్రాహ్మణ మను,మయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**భీంగల్ మార్చి 17(ప్రజాక్షేత్రం):**

భీంగల్ పట్టణంలోని విశ్వబ్రాహ్మణ మను,మయ సంఘం లో మంగళవారం ప్రతి సంవత్సరం ఉగాదికి ముందు పాత కార్యవర్గం గడువు ముగియడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుంది.పోటా పోటీగా ఉత్కంఠగా సాగిన ఎన్నికలో విశ్వబ్రాహ్మణ మను,మయ సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముప్పారపు శ్రీధర్, కోశాధికారిగా కోటగిరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా దడివి గంగాధర్,పెళ్లి పెద్దలుగా దేవాయి రాజశేఖర్,రాగి రవి, దడివి రాజీన్ కుమార్, నిచ్చెమొల్ల రాము,రాగి రాజేశ్వర్ లను ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికైన విశ్వబ్రాహ్మణ కార్యవర్గానికి సంఘ సభ్యులు స్వీట్స్ తినిపించి,శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు ముప్పారపు శ్రీధర్ మాట్లాడుతూ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## రాష్ట్ర బీసీ సాధికారిక సభ్యుడు తల్లి వారి మృతికి నివాళులు అర్పించిన మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ సోదరులు,సొసైటీ చైర్మన్.

**పెద్ద కడుబూరు మార్చి 17 (ప్రజాక్షేత్రం)**



రాష్ట్ర బీసీ సాధికారిక సభ్యుడు కురవ మల్లికార్జున తల్లి ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో పెద్దకడుబూరులో మృతిచెందారు.ఈ విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి సోదరులు, మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి మృతురాలి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కురవ మల్లికార్జున కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొని మృతురాలికి నివాళులు అర్పించారు.



# మహిళా సాధికారతతోనే నవసమాజ నిర్మాణం.



- **జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు.**

**సదాశివపేట టౌన్ మార్చి 17(ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టి టి యు సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సదాశివపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల ఘనంగా మహిళా దినోత్సవం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్రను కొనియాడుతూ నేటి సమాజానికి వెలుగు రేఖలు మహిళలు మాత్రమే అన్నారు.ఒక తల్లిగా చెల్లిగా,ఆలీగా ,వారు పోషించని పాత్ర ఎనలేనిది అన్నారు. టి జి ఓ జిల్లా అధ్యక్షులు వైద్యానాథ్ మాట్లాడుతూ, "మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా,నేడు అంతరిక్షం నుంచి రక్షణ రంగం వరకు అన్నింటా తమ ముద్ర వేస్తున్నారని" కొనియాడారు.టి టి యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు.ఎం.మోహన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని కోరారు.టి టి యు జిల్లా అధ్యక్షులు పి.ప్రసాద్ మాట్లాడుతూ స్త్రీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే దేశం పురోగమిస్తుందని వారు స్పష్టం చేశారు. అనంతరం సదాశివపేట్ మండల విద్యాధికారి ఎన్.శంకర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు ఎన్ని సమస్యలున్న విధులపట్ల నిబద్దతో పని చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమం లో టి టి యు రాష్ట్ర కార్యదర్శి మొగులయ్య,టి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.శంకర్,బట్టు నర్సింహా రాజు జిల్లా కార్యదర్శులు రాములు టి టి యు సదాశివపేట మండల అధ్యక్షులు జగన్మోహన్, ప్రధానకార్యదర్శి జగదీశ్వర్,మహిళా కార్యదర్శులు సౌజన్య,ప్రధానోపాధ్యాయులు జయసుధ,ఝాన్సీ ,ఉపాధ్యాయులు జయశ్రీ, వినోద,లలితంబికా, ఇందిరా దేవి,లత, రజిని,సభ్యులకు బహుమతులు అందజేశారు.పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.




# మల్లారెడ్డి క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ లో సత్తా చాటిన కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ జట్టు!




- **కవరేజ్ లోనే కాదు కవర్ డ్రైవ్ కూడా చెయ్యగలం అంటున్న జర్నలిస్టులు**
- **ఫైనల్లోకి దూసుకెళ్లిన కుత్బుల్లాపూర్ జట్టు !**
- **"కలం చేతిలోనే కాదు... బ్యాట్‌లోనూ శక్తి ఉందని నిరూపించిన ప్రెస్ క్లబ్!"**

**కుత్బుల్లాపూర్,మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

సమాచారం సేకరణలోనే కాద క్రీడల్లోనూ తమ సత్తా చాటాలని సంకల్పంతో ముందుకు సాగుతున్న కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ జట్టు, మల్లారెడ్డి మెడికల్ కాలేజ్ గ్రౌండ్‌లో జరుగుతున్న మల్లారెడ్డి క్రికెట్ ట్రోఫీ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. మల్కాజిగిరి ప్రెస్ క్లబ్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో కుత్బుల్లాపూర్ జట్టు అన్ని విభాగాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శించి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన కుత్బుల్లాపూర్ జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 128 పరుగులు నమోదు చేసింది. ఆటగాళ్లు సమష్టిగా రాణిస్తూ జట్టుకు పోటీస్థాయి స్కోర్ అందించారు. తరువాత 128 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మల్కాజిగిరి జట్టు, కుత్బుల్లాపూర్ బౌలర్ల దాటికి నిలువలేకపోయింది.కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని కేవలం 64 పరుగులకే ఆలౌట్ చేసి,భారీ తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ జట్టు ఫైనల్‌కు అర్హత సాధించి,ట్రోఫీపై కన్నేసింది. జట్టు ఆటగాళ్ల ప్రతిభపై అభిమానులు, స్థానిక క్రీడాభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.





# సూర్య గ్యాస్ ఏజెన్సీపై ఆకస్మిక తనిఖీ

- **నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
- **అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

**పినపాక మార్చి 17(ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా పౌర సరఫరాల అధికారి డి.వేణుగోపాల్ మంగళవారం సుజాతనగర్‌లోని ఎంఎస్ సూర్య గ్యాస్ ఏజెన్సీ గోదాం మరియు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా గోదాంలో ఉన్న ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బుకింగ్ విధానం, పంపిణీ ప్రక్రియలను సమగ్రంగా పరిశీలించారు.సరఫరాలో పారదర్శకత పాటిస్తున్నారా లేదా అన్న విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు.తనిఖీ అనంతరం మాట్లాడుతూ వినియోగదారులకు ఎల్పీజీ రీఫిల్ సిలిండర్లను సీనియారిటీ క్రమంలోనే అందజేయాలని స్పష్టం చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరగకూడదని, అలాంటి అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు.గ్యాస్ సరఫరాలో ఆలస్యం,అక్రమాలు,ఫిర్యాదులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత విభాగాల అధికారులు మరియు ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.




# సజ్జల నూర్పిడి యంత్రంలో పడి వ్యక్తి మృతి..!

**పెద్ద కడబబూర్ మార్చి 17 (ప్రజాక్షేత్రం)**



పెద్దకడబూరు మండలం నౌలేకల్ గ్రామ శివారులోఈరోజు అనగా మంగళవారం ఉదయం 10:30 నిమిషాలకు సమయంలో బోయ వీరేంద్ర తండ్రి లేట్ బోయ ఈరన్న, వయస్సు: 25 సం॥లు, నెమలికల్లు గ్రామానికి చెందిన పుష్పరాజు పొలము కౌలుకు చేస్తున్నటువంటి బోయ చిన్న స్వామి సాగు చేసిన వేరుశనగ కట్టెను మిషన్ అందించడం కోసం కూలి నిమిత్తం వెళ్లిన వీరేంద్ర సుమారుగా ఉదయం 10:30 గంటలప్పుడు వేరుశన కట్టేని అందించే మిషన్లోకి వేస్తూ ఉండగా చేతికి కట్టుకున్న టావాలుతోపాటు మిషన్ లోకి లాగి చేతిని మరియు మనిషిని కూడా లాగడంతో ప్రమాదవశాత్తు మిషన్ లోకి పడిన మృతుడి చేతికి మరియు తలకు రక్తగాయాలు కాగా అక్కడే ఉన్నటువంటి దొడ్డన గేరి గ్రామానికి చెందిన తలారి వీరేశు,తట్ట రంగస్వామి, చంద్రమ్మ అందరూ కలిసి చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరీక్షించి అప్పటికే చనిపోయినాడు అని తెలియజేయడమైనది మృతుని భార్య అయినటువంటి బి.పల్లవి ఫిర్యాదు మేరకు పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై ఈ.మారుతి విలేకరులకు తెలిపారు.

# అన్నదాత సుఖీభవ పథకం తో రైతులకు ఎంతో ప్రయోజనం

- **రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమం.**
- **చిన్న తుంబలం సింగిల్ విండోస్ సొసైటీ చైర్మన్ నరసప్ప, మండల అధ్యక్షులు మల్లికార్జున**

**పెద్ద కడుబూర్ మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

తెలుగుదేశం పార్టీ మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి మరియు సీనియర్ నాయకులు శ్రీ గవిగట్టు ఈరన్న ఆదేశాల మేరకు పెద్దకడుబూరు మండల కేంద్రం, చిన్నతుంబలం గ్రామంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం రెండవ రోజు మంగళవారం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు,ఈ కార్యక్రమాన్ని పెద్దకడుబూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ గవిగట్టు మల్లికార్జున మరియు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ నరసప్ప, ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు రైతుల నుండి పలు సమస్యలు, అభిప్రాయాలు స్వీకరించడం తో పాటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల కింద రూ.6000/ రైతుల ఖాతాల్లో జమ అయ్యాయా లేదా అన్నది పరిశీలిస్తూ, వారి అభిప్రాయాలను మై టిడిపి వ్యాప్ లో నమోదు చేశారు. రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలవ గడ్డనరసింహులు,నారాయణ మహాదేవ,టిడిపి నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు








# గాజులరామారం సర్కిల్‌లో కమిషనర్ యాక్షన్ మోడ్

- **బంధం చెరువు వద్ద నిర్మాణాలపై కమిషనర్ కఠిన తనిఖీ**
- **ఎఫ్ టి ఎల్–బఫర్ జోన్ క్లారిటీకి గ్రౌండ్ లెవల్ ఇన్స్పెక్షన్**

**కుత్బుల్లాపూర్,మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

గాజులరామారం సర్కిల్ పరిధిలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా.జి. శ్రీజన, ఐఏఎస్ పర్యటించారు. ఈ సందర్భంగా లాల్సాబ్‌గూడ మెయిన్ రోడ్ వద్ద కొనసాగుతున్న నిర్మాణ స్థలాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. ఆ నిర్మాణం ఫుల్ ట్యాంక్ లెవల్ (FTL) లేదా నిర్ధారిత బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందా అనే అంశంపై స్పష్టత కోసం కమిషనర్ సి.ఎం.సి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నీటిపారుదల, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖల అధికారులకు బంధం చెరువు వద్ద FTL సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించాలని ఆదేశించారు. అలాగే సంబంధిత స్థలం FTL లేదా బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందా అనే విషయాన్ని పూర్తి స్థాయిలో నిర్ధారించాలన్నారు.తదుపరి చర్యలకు ముందుగా అన్ని రికార్డులు, పత్రాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అనంతరం కమిషనర్ బంధం చెరువు పరిసరాలను సందర్శించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. చెత్త సేకరణ కేంద్రాల వద్ద గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు భాగంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ,నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్,సీసీపీ వెంకన్న, అదనపు సీసీపీ శైలజ,ఏసీపీ సుమిత్ర,డిప్యూటీ ఈఈ నిఖిల్ రెడ్డి,డిప్యూటీ ఈఈ అనురాగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.







# గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ చేసిన ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర

- **పాల్గొన్న ఫైట్ ఫర్ జస్టిస్ ఆర్టీఐ సంస్థ కమిటీ సభ్యులు**

**బంగారుపాలెం,మార్చి 17(ప్రజాక్షేత్రం):**

చిత్తూరు జిల్లా,బంగారుపాలెం మండలం లో మంగళవారం మండల పరిధిలోని గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో (ఆర్టిఐ )ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు బట్టలను ఉగాది సందర్భంగా అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జన్నావుల సురేంద్ర మాట్లాడుతూ,గ్రామ స్థాయి నుండి వచ్చిన పేద విద్యార్థులు గిరిజన సంక్షేమ పాఠశాలలో బాగా చదివి పదవ తరగతి పరీక్షలు మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. పేద విద్యార్థులకు సౌకర్యాలు అందించడంలో ఆర్టిఐ సంస్థ కూడా పనిచేస్తుందని తెలిపారు. ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, తమ పాఠశాలలో 111 మంది విద్యార్థులు ఉన్నారని,వీరికి ఆర్టిఐ తరపున ఉగాదికి బట్టలు పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.2026 వ సంవత్సరానికి మంచి మార్కులు తెస్తారని ఆశిస్తున్నట్లు ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర, ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య,ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఆర్టిఐ కమిటీ సభ్యులు వెంకటరమణ, జయచంద్ర,రెడ్డప్ప,శంకర్ నాయుడు ప్రతాప్ కుమార్, శ్రీనివాసులు,హేమచంద్ర, సుందరం,వేణుగోపాల్ నాయుడు,సాంబయ్య,గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు పాఠశాల సిబ్బంది సంస్థ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






# మేడ్చల్ కలెక్టరేట్‌లో ఎన్డీఆర్ఎఫ్ మాక్ డ్రిల్

- **కెమికల్ బ్లాస్ట్, లీకేజీ ఘటనలపై ప్రత్యక్ష ప్రదర్శన విభాగాల సమన్వయానికి ప్రాధాన్యం**

**మేడ్చల్, మల్కాజిగిరి మార్చి 17(ప్రజాక్షేత్రం)**

ప్రమాద పరిస్థితుల్లో స్పందనను మెరుగుపరచేందుకు మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం ఎన్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు.పరిశ్రమలు, కర్మాగారాల్లో సంభవించే కెమికల్ బ్లాసట్‌లు,గ్యాస్ లీకేజీలు,బాంబు పేలుళ్ల వంటి ఘటనల్లో తీసుకోవాల్సిన చర్యలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. కెమికల్ బ్లాస్ట్ సమయంలో విడుదలయ్యే వాయు కాలుష్యాన్ని అంచనా వేసి, పరిస్థితులకు అనుగుణంగా సహజ వాతావరణాన్ని పునరుద్ధరించే విధానాలను ఎన్డీఆర్ఎఫ్ అధికారి గౌతమ్ కుమార్ వివరించారు.గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందించే విధానం,ఫీల్డ్ ఆపరేషన్లలో విభాగాల మధ్య సమన్వయం కీలకమని తెలిపారు. ప్రమాద స్థలాల్లో సిబ్బంది రక్షణ కోసం ప్రత్యేక కిట్లు,మాస్కులు, గ్లౌజులు వినియోగించే విధానాన్ని చూపించారు.బాధితులను రక్షించడమే కాకుండా తమ భద్రతను కాపాడుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.క్లోరిన్ రసాయనం వినియోగంతో నిర్వహించిన ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌లో జాగ్రత్తలు,నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.



# ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు

**మేడ్చల్–మల్కాజిగిరి,మార్చి 17(ప్రజాక్షేత్రం):**

జిల్లాలో ఆశావర్కర్ల సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నిరసన చేపట్టిన ఆశావర్కర్లతో ఆయన మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లా స్థాయిలో పరిష్కరించగల అంశాలను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వానికి నివేదించి ప్రత్యేక చొరవతో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారితో చర్చించి నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఆశావర్కర్లు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదనపు కలెక్టర్ సానుకూల స్పందనపై ఆశావర్కర్లు సంతోషం వ్యక్తం చేస్తూ తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.



# వన్నిగూడ ముదిరాజ్ సంఘానికి కొత్త కమిటీ

**కీసర,మార్చి 17(ప్రజాక్షేత్రం):**

కీసర మండలం వన్నిగూడ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అధ్యక్షుడు, కార్యదర్శులను ఎన్నుకునే సంప్రదాయం ప్రకారం ఈ ఎన్నికలు నిర్వహించినట్లు సంఘం నాయకులు తెలిపారు. సంఘం అధ్యక్షుడిగా రాగుల గణేష్ ముదిరాజ్,ఉపాధ్యక్షులుగా రాగుల బాలకృష్ణ,రెడ్డబోయిన మధుకర్, దేసు పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డబోయిన మహేష్,ఖజాంచీగా ఎర్ర వెంకటేష్ ఎన్నికయ్యారు.కార్యదర్శులుగా రాగుల రాజ్‌కుమార్,రెడ్డబోయిన భిక్షపతి,రాగుల లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా పల్లెపాటి లక్ష్మయ్య,అబ్బబోయిన వెంకటేష్, కుక్కదువ్వు భాస్కర్, సలహాదారులుగా అంద్యాల బాలకృష్ణ, రాయరపురం రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాగుల గణేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని,సభ్యులు,గ్రామస్తుల సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడతామని చెప్పారు.



# ప్రజల సమస్యలను పరిష్కరించడమే... మా బాధ్యత

- **పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**
- **బిఆర్ఎస్ పార్టీ నాయకుల విస్తృత పర్యటన**

**రాజేంద్రనగర్, మార్చి 17(ప్రజాక్షేత్రం):**



ప్రజల సమస్యలను పరిష్కరించడమే మా బాధ్యత అని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. మంగళవారం మణికొండ పరిధిలోని శివపురి కాలనీలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల తో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ సమస్యలు, దోమల బెడద వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రజలు తెలియజేశారు. ఈ కాలనీలో కాళీ స్థలం ఉన్నప్పటికీ గత మున్సిపాలిటీ గాని, ప్రస్తుత సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గాని ఆ స్థలంలో ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోలేదని ప్రజలు వివరించారు. ఆ స్థావరం లో అదే స్థావరంలో ఓ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. రోడ్ నెంబర్ 2 లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారాన్ని అప్డేట్ చేయాలని అన్నారు. ప్రమాదం జరగకముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. బుల్కాపూర్ నాలాలో పూర్తిగా చెత్తతో నిండిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులను గురవుతున్నట్లు సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

**ఆర్టిఏ కార్యాలయం వల్లనే ట్రాఫిక్ సమస్య**

శివపురి కాలనీ సమీపంలో ఉన్న ఆర్టిఏ కార్యాలయం వలన నిత్యం రాకపోకలతో ట్రాఫిక్ స్తంభించి ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు.

ఆర్టిఏ కార్యాలయాన్ని నివాస ప్రాంతాల నుంచి ఇతర అనుకూల ప్రదేశానికి తరలించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. నెలకొన్న సమస్యలను పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణరావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జై రామ్, భానుచందర్, సుమనళిని, రాజేంద్రప్రసాద్, బొడ్డు శ్రీధర్, తిరుపతి, మంజు, దేవి ప్రియ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వానకే ఫతేపూర్ ఫ్లైఓవర్ జలమయం

- **చిన్నపాటి వర్షానికే ఫతేపూర్ ఫ్లైఓవర్ నీటిమునిగింది – ప్రజలకు ఇబ్బందులు**
- **శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో సమస్యలు తీవ్రం**

**శంకర్‌పల్లి, మార్చి 17(ప్రజాక్షేత్రం):**




స్వల్ప వర్షానికే ఫతేపూర్ ఫ్లైఓవర్ పూర్తిగా నీటితో నిండిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వర్షపు నీరు ఫ్లైఓవర్ పై నిల్వ ఉండి వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించింది. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొన్నారు. కొన్ని వాహనాలు నీటిలో ఆగిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని, నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకపై వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వికారాబాద్ జిల్లాలో ఏసీబీ దాడులు లంచం తీసుకుంటూ ఆర్ఐ అరెస్ట్

**పెద్దముల్ మార్చ్ 17(ప్రజాక్షేత్రం):**




వికారాబాద్ జిల్లా పెద్దముల్ తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆదాయ పరిశీలకుడు ఆర్ ఐ ను అవినీతి నిరోధక అధికారులు(ఏసిబి)పట్టుకున్నారు. పదిహేనువేల రూపాయల లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి అతడిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం, ఒక పనిని పూర్తి చేయడానికి సంబంధిత వ్యక్తి నుంచి ఆర లంచం కోరినట్లు సమాచారం. దీనిపై బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారి సూచనల మేరకు ఏర్పాట్లు చేసి పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న సమయంలో అధికారుల బృందం దాడి చేసి ఆర్ఐను పట్టుకుని నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతడిని విచారణ కోసం తీసుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో తహసీల్దార్ కార్యాలయంలో కలకలం రేగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# యువ నాయకత్వానికి అవకాశం జనరల్ సెక్రెటరీగా పార్వతి భాస్కర్

- **కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భారత్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత**

**షాబాద్ మార్చి 17(ప్రజాక్షేత్రం):**



షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పార్వతి భాస్కర్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్ చేతుల మీదగా మంగళవారం స్వీకరించారు. ఈ సందర్భంగా పార్వతి భాస్కర్ మాట్లాడుతూ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆశీస్సులతో ఈ అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా భీమ్ భరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్టీ సేవలను ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చెన్నయ్య, సురేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలుగా జీతాలు లేక గాంధీ నర్సుల కష్టాలు...

- **ఉగాది లోగా పెండింగ్ జీతాలు ఇవ్వాలని వినతి**

**సికింద్రాబాద్, మార్చి 17 (ప్రజాక్షేత్రం ):**




గాంధీ ఆస్పత్రిలో పనిచేస్తున్న సుమారు 300 మంది ఔట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి గత జనవరి నుంచి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆస్పత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ శోభకు వినతిపత్రం సమర్పించారు.దాదాపు 20 సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న నర్సులు ప్రతినెల జీతాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వాలు మారినా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపు విషయంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు.కొత్త కాంట్రాక్టర్లు బాధ్యతలు స్వీకరించి మూడు నెలలు కావస్తున్నా, అటెండెన్స్ పంపడం, ఒప్పందాలు పూర్తి చేయకపోవడం వల్ల జీతాల చెల్లింపులు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. తక్కువ జీతాలతో పనిచేస్తున్న సిబ్బందికి సమయానికి జీతాలు రాక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి నేరుగా జీతాలు చెల్లిస్తే ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని సూచించారు. ఉగాది పండుగను దృష్టిలో ఉంచుకుని రెండు రోజుల్లో జీతాలు చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది సుందరమ్మ, నాగమణి, శాంతి, ఉపేంద్ర, అనిలా, సరిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమం

**ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**




జగదేవపూర్ మండలం జగదేవపూర్ వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం నిర్వహణ మంగళవారం జగదేవపూర్ మండలం, జగదేవపూర్ గ్రామంలో రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చులు తగ్గించుకొని, ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి, సహజ పద్ధతులను అవలంబించాలని రైతులకు సూచించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ రైతులకు భూసార పరీక్ష పత్రాలను కిట్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ ఏ డి ఏ ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి నిర్మల్ నగర్ సర్పంచ్ పద్మారావు అలీ రాజపేట సర్పంచ్ ఎల్లేష్ ఏంఓ జగదేవపూర్ వసంతరావు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఏ ఈ ఓలు రైతులు పాల్గొన్నారు.

అంతకుముందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు.రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలు, జీవామృతం తయారీ, విత్తన శుద్ధి, మట్టి ఆరోగ్యం పరిరక్షణ వంటి అంశాలపై సవివరంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలీ రాజ్ పేట గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణను ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లి, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించేందుకు ప్రేరణ పొందారని మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలియజేశారు.

# మరుగుదొడ్లకు స్థలం పర్శిలించిన గ్రామ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్

**ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**



జగదేవపూర్ మండల కేంద్రంలో గతంలో నుండి మరుగుదొడ్ల సమస్యతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ మచ్చ గణేష్ ఏవో రామ్ రెడ్డి వార్డు నెంబర్లు నాయకులతో నాయకులతో కలసి స్థలం పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జగదేవపూర్ మండలంజిల్లాలో చివరి మండలం, మండలం నాలుగు జిల్లాలను కలుపుకొని ఉన్నా మండలం నిత్య అవసరాలకు ప్రజలు వస్తూ పోతు ఉంటారని, అదేవిదంగా శనివారం అంగడి రోజున జిల్లాలోనే ప్రచుర్యమైన పేరు పొందిన అంగడి బజార్ అని మండలం లో మరుగుదొడ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ప్రతి ఒక్కరి అవసరమని సమస్య లేని గ్రామ పంచాయతీ కావాలనే ఉద్యేశ్యమని లక్ష్యం తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మచ్చ గణేష్ మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు వార్డు నెంబర్లు బత్తిని శ్రీనివాస్ బచ్చలి భాస్కర్ దప్పు సంధ్య సాయి కుమార్ దండే వెంకటేష్ నాయకులు దాచారం కనకయ్య కొంపల్లి మహేష్ జహంగీర్ నాయకులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- **గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

**ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**



మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఎర్రవల్లిలో మైనార్టీ కాంగ్రెస్ నేత అంజద్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మైనార్టీ డిక్లరేషన్ హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో దశలవారీగా వివిధ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. మైనార్టీ వర్గాల్లోని పేదల అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించినట్లు తెలిపారు. మైనార్టీ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్లో రూ 5 వేల కోట్లు కేటాయించగా, మైనారిటీ గురుకులాలు, మసీదుల మరమ్మత్తులకు నిధులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, మైనార్టీలకు సబ్ సబ్ ప్లాన్ వర్తింపు, యువత మహిళలకు సబ్సిడీ రుణాలు, విద్యా ఉద్యోగ అవకాశాల్లో పెద్దపీట తదితర వర్తింప చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ మైనార్టీల సంక్షేమంతో పాటు నామినేటెడ్ పోస్టుల భర్తీలో పెద్ద ఎత్తున అవకాశం కల్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నేతలు నిమ్మ రంగారెడ్డి, నాయిని యాదగిరి, గుంటూకు శ్రీనివాస్, కౌన్సిలర్ నర్సింహ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్, ఉపేందర్ రెడ్డి,అశోక్ రెడ్డి, అజ్గర్, సుకేందర్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్ జహీర్, గాడిపల్లి శ్రీనివాస్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం

- చట్టాలపై అవగాహన పెంచుకోవాలి
- దళిత జర్నలిస్టు శేఖర్‌కు న్యాయం జరగాలి
- మల్లేష్ కేసును ఉద్యృతం చేస్తాం
- దళిత స్త్రీ శక్తి వ్యవస్థాపకులు గడ్డం ఝాన్సీ

**చేవెళ్ల మార్చి 17(ప్రజాక్షేత్రం):**

అన్యాయానికి గురైన బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని దళిత స్త్రీ శక్తి వ్యవస్థాపకులు గడ్డం ఝాన్సీ పిలుపునిచ్చారు. ఇటీవల దాడికి గురైన దళిత జర్నలిస్టు శివగళ్ల శేఖర్ చేవెళ్లలోని నివాసాన్ని మంగళవారం హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ బుజ్జిబాయ్‌తో కలిసి సందర్శించారు. శేఖర్‌ను పరామర్శించి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం ఝాన్సీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చేవెళ్ల నియోజక వర్గంలోని పలు ప్రాంతంలో నిత్యం దళితులపై దాడులు జరుగుతునే ఉన్నాయని, వాటిని అరికట్టే ప్రయత్నం చేస్తున్నామని వారు చెప్పారు.

**ఒత్తిళ్లకు లొంగవద్దు**

కేసుల విషయంలో పోలీసులు, స్థానిక నాయకులు లేదా ఇతరుల నుంచి ఒత్తిళ్లు వచ్చే అవకాశం ఉందని, వాటికి లొంగకుండా చట్టంపై నమ్మకంతో పోరాడాలని సూచించారు. అదే విదంగా నిందితులు డబ్బు ఆశచూపి కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తారని, అటువంటి ప్రలోభాలకు గురికావద్దని హెచ్చరించారు. బాధితులకు ప్రభుత్వం నుంచి అందే చట్టపరమైన ఆర్థిక సహాయంపై ఆమె అవగాహన కల్పించారు.



**ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

షాబాద్ మండలం బొబ్బిలిగామ గ్రామానికి చెందిన తాళ్లపల్లి మల్లేష్‌పై జరిగిన దాడి గురించి కూడా ఆమె ఆరా తీశారు. నిందితులకు కఠిన శిక్ష పడే వరకు అవసరమైతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బాధితులకు దళిత స్త్రీ శక్తి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ధైర్యంగా పోరాడాలని ఆమె భరోసా ఇచ్చారు.



## ప్రజా పాలనలో ఘనంగా ఇద్ కా తహపా

**ఖానాపురం మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

వరంగల్ జిల్లా ఖానాపూరం మండల్ బుధరావుపేట గ్రామంలో ముస్లిం మైనార్టీ సోదరులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అందిస్తున్న “ఇద్ కా తహఫా” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని మూడు మసీదుల సదర్‌లు ఖమ్మం జాని , మహమ్మద్ నజీర్ , షేక్ జుబైర్ మరియు కమిటీ సభ్యుల సమన్వయంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి పెసరు రాణి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్& కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాకమూరి హరిబాబు , నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెద్ల జగన్మోహన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముస్తఫా బుధరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు , ఉప సర్పంచ్ సింగ్ సుధాకర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మరియు యూత్ నాయకులు, వార్డ్ మెంబర్లు, పాలక వర్గం సభ్యులు, పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు మరియు ముస్లిం మైనార్టీ సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా “ఇద్ కా తహఫా” కార్యక్రమం ద్వారా ముస్లిం సోదరులకు పండుగ కానుకలు అందజేయడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

- మంత్రి దామోదర రాజనర్సింహ

**శంకర్‌పల్లి మార్చి 17(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలసిన 11వ శతాబ్దపు మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం ఉదయం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆలయ అర్చకులు సాయిశివ, ప్రమోద్, వీరేష్ ఆధ్వర్యంలో స్వామి వారికి, ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో చండీ హోమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వామి వారి దయతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. పురాతన శివాలయాన్ని దర్శించుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని చెప్పారు. ప్రశాంతమైన వాతావరణంలో స్వామికి శివ నామ స్మరణ చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మంత్రికి ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు హనుమంతు, ప్రభు స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.



## పినపాక లో ఘోర రోడ్డు ప్రమాదం..యువకుడు మృతి

**పినపాక మార్చి 17(ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. పినపాక మండలం పోతురెడ్డి పల్లి వద్ద బయ్యారం మసీదు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సంజయ్ అనే యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.స్థానికుల సమాచారం ప్రకారం, లారీ ఆటో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సంజయ్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలుస్తోంది.ఈ ప్రమాదంతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.







## జోగులాంబ జోన్–VII పోలీసుల జైత్రయాత్ర..

- 40 పతకాలతో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన క్రీడాకారులు
- డీఐజీ చౌహన్ అభినందనలు.

**వనపర్తి,మార్చి 17 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో జోగులాంబ జోన్-VII క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి 40 పతకాలు సాధించారు.ఈ సందర్భంగా విజేతలను డీఐజీ ఎల్. ఎస్. చౌహన్ ఘనంగా సన్మానించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వేదికగా ఫిబ్రవరి 16 నుంచి 21 వరకు జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026లో జోన్-VII పరిధిలోని ఐదు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 14 బంగారు,10 వెండి, 16 కాంస్య పతకాలు సాధించి జోన్‌కు గర్వకారణంగా నిలిచారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని డీఐజీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు పతకాలు,ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఐజీ చౌహన్ మాట్లాడుతూ పోలీస్ విధుల్లో ఉండే ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఉత్తమ మార్గమని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణ పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపుఓటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో రాణించేలా మరింత కృషి చేయాలని సూచించారు. ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగాలని ప్రోత్సహించారు. పోలీస్ విధులు ఎంత కఠినమైనా క్రీడల్లో ప్రతిభ చూపడం అభినందనీయమన్నారు. జిల్లాల వారీగా పతకాలు: మహబూబ్‌నగర్: 2 బంగారు, 3 వెండి, 5 కాంస్య (మొత్తం 10) నాగర్ కర్నూల్: 2 బంగారు, 1 వెండి (మొత్తం 3) వనపర్తి: 5 బంగారు, 6 వెండి, 4 కాంస్య (మొత్తం 15) జోగులాంబ గద్వాల: 4 బంగారు, 3 కాంస్య (మొత్తం 7) నారాయణపేట్: 1 బంగారు (మొత్తం 1) మిక్స్‌డ్ ఈవెంట్స్‌లో: 4 కాంస్య పతకాలు కార్యక్రమంలో వివిధ జిల్లాల ఎస్పీలు,పోలీసు అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.









## అమాయకులను మోసం చేస్తున్న నిందితులను అరెస్ట్

**రాజేంద్రనగర్, మార్చి 17(ప్రజాక్షేత్రం):**

అమాయక ప్రజలను మోసం చేస్తున్న నిందితులను హైదరాబాద్ శంషాబాద్ జోన్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది, రాజేంద్రనగర్ పోలీసులతో కలిసి మంగళవారం నలుగురి నిందితులను అరెస్టు చేశారు. రాజేంద్రనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా... సాంసంగ్ మొబైల్ ఫోన్లు అమ్ముతున్నామని చెప్పి వాటి స్థానంలో పోస్టల్ పార్సల్ ద్వారా స్పీకర్లు, టెంబర్లు వంటి వస్తువులు పంపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. 2021 సంవత్సరం నుండి ఈ మోసాలకు పాల్పడి అమాయకుల నుండి భారీ మొత్తం డబ్బుతో దోచుకున్నారు. నిందితులుగా ఆరోపణలను ఎదుర్కొంటున్న వారు ఎస్ విజయ్ కుమార్, (33), వై శివకుమార్ (31), ముదిన్ (32), శశికాంత్ (22) మంజుల ప్రస్తుతం పరారీలో ఉంది. నిందితుల నుండి మానిటర్లు ,లాప్టాప్ ,సిపియు ప్రింటర్లు హార్ట్ డిస్క్, మొబైల్ ఫోన్లు ల్యాండ్ లైన్ ఫోన్లు బ్లూటూత్ స్పీకర్లు టబ్బర్లు, హెర్బల్ ఉత్పత్తులు, పెట్టెలు పనిచేస్తున్న పనిచేయని శంఖాలు ఎయిర్టెల్ వోడాఫోన్ బిఎస్ఎన్ఎల్ నగదు రూ. లక్షా నలభై వేలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**వీరి మోసం చేసే విధానం**

ప్రధాన నిందితుడు ఎస్ రాజ్ కుమార్ కర్ణాటక రాష్ట్రానికి చెందినవాడు. లాక్ డౌన్ కు ముందు అతను ఆన్లైన్లో ఒక మొబైల్ ఫోన్ ఆర్డర్ చేశారు. పోస్టల్ ద్వారా వచ్చిన పార్సల్ను తెరిచినప్పుడు, మొబైల్ ఫోన్ స్థానంలో ఒక చిన్న బ్లూటూత్ స్పీకర్ ఉండటం అతని గమనించాడు, దీనిపై సంబంధిత వ్యక్తులను సంప్రదించిన ప్రయోజనం లేకుండా పోయింది. అదే విధానాన్ని (మోడస్ ఆప రెండి) ఉపయోగించి ఇతర అమాయకులను మోసం చేయాలని ప్రయత్నించి విజయవంతవయ్యాడు. లాక్ డౌన్ సమయంలో ఆర్థిక సమస్యలను ఎదుర్కొనడంతో, 2021 లో సులభంగా డబ్బు సంపాదించడానికి ఈ మోసని ప్రణాళికగా ఎంచుకున్నాడు. బెంగళూరులో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి "అప్నా జాబ్ యాప్"సంస్థ ను ఏర్పాటు చేసి దీని ద్వారా నియమించి, ఆయుర్వేద మందులను అమ్మే పేరుతో ఉద్యోగాలు ఇచ్చాడు. తర్వాత కొంతమందితో కలిసి బీదర్ (కర్ణాటక) గుడిమల్కాపూర్, హైదర్గూడా, (హైదరాబాద్) ప్రాంతాలకు వ్యాపారాన్ని విస్తరించాడు. ప్రధాన నిందితుడు విజయ్ కుమార్ మంజుల అనే వ్యక్తి నుండి కస్టమర్ల మొబైల్లో కొనుగోలు చేశాడు. ఒక లక్ష ఫోన్ నెంబర్లకు రూ. 10000 చెల్లించేవాడు. ఈ డేటా ను టెలికాలర్లకు ఇచ్చి వారు ప్రజలకు కాల్ చేసి స్మార్ట్ సాంసంగ్ మొబైల్ ఫోన్ కేవలం రూ. 3500 కు "ఆఫర్ "గా ఉందని చెప్పేవారు. కస్టమర్ ఆర్డర్ ఇచ్చిన తర్వాత పోస్టల్ శాఖలో బి ఎన్ పి ఎల్ కథ తెరిచి ఎస్ బ్యాంకుకు లింక్ చేసి మొబైల్ ఫోన్ స్థానంలో బ్లూటూత్ స్పీకర్ అర్బన్ ఉత్పత్తులు వంటి తక్కువ విలువైన వస్తువులను పంపించి మోసం చేసేవారు. 2021 నుండి ఇప్పటివరకు మొత్తం 380 మంది అమాయకులను మోసం చేశారు. అక్క సమాచారం ఆధారంగా శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్, రాజేంద్రనగర్ పోలీసులు కలిసి నిందితులను పట్టుకొని పై వస్తువులను స్వాధీనం చేసుకున్నారు అనంతరం నిందితులను స్వాధీనం చేసిన వస్తువులను రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో కే వెంకటరెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టాస్క్ ఫోర్స్ శంషాబాద్ జోన్ ఆధ్వర్యంలో ఎస్సైలు కే నాగరాజు ఎస్ శేషు ఎం రవి కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్ల స్మారక యువజనోత్సవాలను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ, చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్.

**మొయినాబాద్ మార్చి 17(ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జరిగింది. విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 95 వ వర్షంతి సందర్భంగా నిర్వహించనున్న భగత్ సింగ్ స్మారక యువజనోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్ఎస్ఐ, చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో యువతకు మార్గదర్శకులుగా నిలిచిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం, లౌకికత్వం, సమానత్వం కోసం పోరాడిన భగత్ సింగ్ త్యాగం భారత యువతకు స్పూర్తిగా నిలుస్తుందని తెలిపారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా రంగంపై దాడులు, ప్రజాస్వామ్య హక్కులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో భగత్సింగ్ ఆలోచనలు నేడు మరింత ఆవశ్యకంగా మారాయని వారు తెలిపారు. యువత సమాజ మార్పు కోసం చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని పట్టి పీడుస్తున్న గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ యాప్తో యువత పెడధోరణులు పడుతున్నారనీ వాటికి వ్యతిరేకంగా విద్యార్థి, యువత నడుం బిగించాలని సూచించారు. రాబోయే రోజుల్లో నిర్వహించనున్న భగత్ సింగ్ స్మారక యువజనోత్సవాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సెమినార్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, చర్చా వేదికలు, యువజన ర్యాలీలు, డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్స్ వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, సహాయ కార్యదర్శి మాల చందు, చరణ్, నితీష్, అరుణ్, రోషన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## శంకర్ పల్లి లో జోరుగా వడగళ్ల వాన

**శంకర్ పల్లి మార్చి 17(ప్రజా-క్షేత్రం):**

శంకర్ పల్లి పట్టణంలో సాయంత్రం నాలుగు గంటలకు జోరుగా వడగండ్ల తో కూడిన భారీ వర్షం కురిసింది దాదాపు రెండు గంటలసేపు వర్షం కురిసింది. హోలీ తరువాత కాముని కంతలు తడవడానికి కురిసే వర్షం ఈరోజు కురిసినట్టు అయింది. ఈ వర్షంతో ఎండాకాలంలో కూడా చల్లని వాతావరణం ఏర్పడ్డది.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at MR Publications, A-20, Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy. Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.com PRGI NO. TGTEL/26/A2094